గణపతి ముని

# ఉమాసహస్రము

వ్యాఖ్యాత

పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రి

ప్రచురణ

శ్రీరమణ మహర్షి భక్త మండలి

హైదరాబాదు.

© సర్వహక్కులు ప్రచురణ కర్తవి.

ప్రథమ ముద్రణ : ( ప్రథమ భాగము ) 1-4-1950
( ద్వితీయ భాగము ) 1-8-1956
( తృతీయ భాగము ) 21-2-1959

ద్వితీయ ముద్రణ : 30-12-2002

మూల్యము : రూ. 350/- (ఆర్డినరీ బైండింగ్)
: రూ. 375/- (హార్డ్‌బోర్డ్ బైండింగ్)
US $ 20

ప్రతులకు :

**శ్రీరమణ మహర్షి భక్తమండలి,**
2-55, ఓం శ్రీ వాణి రమణ నిలయం
స్ట్రీట్ నెం. 1, వాణీనగర్, మల్కాజ్‌గిరి,
హైదరాబాదు - 500 047.
ఫోన్ : 27052340, 27063696

**శ్రీ రమణాశ్రమం బుక్ డిపో**
శ్రీ రమణాశ్రమం,
తిరువణ్ణామలై - 606 603

ముద్రణ :

**విప్ల కంప్యూటర్ సర్వీసెస్**
(డిజైనర్స్ & మల్టీకలర్‌ఆఫ్‌సెట్ ప్రింటర్స్)
నల్లకుంట, హైదరాబాద్ - 500 044.
ఫోన్ : 27676910

# నివేదన

శ్రీ రమణ మహర్షి భక్త మండలి ౨౨ సంవత్సరాలుగా శ్రీ రమణ గణపతుల సేవలను హైదరాబాదు నగరములో అవిచ్ఛిన్నంగా నిర్వహిస్తోంది. ఈ సేవలో భాగంగా శ్రీ రమణ గణపతుల ఉపదేశాలను భక్తులకు అందించాలనే సంకల్పముతో సత్ దర్శనము, ఉపదేశసారము, అక్షరమణమాల, నాయన అనే గ్రంథాలను భక్తులకు అందించింది.

శ్రీ రమణ గణపతుల రచనలలో మహోన్నతమైన స్తోత్ర కావ్యము ఉమాసహస్రము. శ్రీ అయ్యల సోమయాజుల చిట్టి సోమయాజులు గారు ౧౯౮౩వ సంవత్సరంలో శ్రీ పంతుల లక్ష్మీ నారాయణ శాస్త్రి వ్యాఖ్య గల ఉమాసహస్ర ప్రతిని శ్రీ రమణ మహర్షి భక్త మండలికి బహూకరించి పునర్ముద్రింపమని కోరారు. ఇన్ని సంవత్సరాలుగా ప్రయత్నించినా ' ఉమ ' అనుగ్రహం లభ్యంకాలేదు.

౧౯౯౯లో వరల శ్రీ అయ్యల సోమయాజుల చిట్టి సోమయాజులు గారు భక్తమండలికి విచ్చేసి ఉమాసహస్ర పునర్ముద్రణ గురించి హెచ్చరించారు. అంతేకాక మొదటి ముద్రణకు ఆర్థిక సహాయం అందించినట్లుగానే పునర్ముద్రణకు కూడా వారే తొలి సహాయం అందించారు. భక్తమండలి ఎంత ప్రయత్నించినా వారి జీవిత కాలంలో పునర్ముద్రణ సాధ్యం కాలేదు. ఈ గ్రంథ ముద్రణ పూర్తి కావటంతో వారి ఆత్మకు శాంతి చేకూరటం తథ్యం. చెరువు

వాస్తవ్యులు శ్రీ బాపట్ల వెంకట పార్థసారథి గారి భార్య ఉమాబాయి స్మృతి చిహ్నంగా రూ. 1116/- విరాళంగా ఇచ్చారు.

ఈ గ్రంథ ముద్రణలో ఎన్నో విధాల సహకరించిన భక్తులందరికీ శ్రీ రమణ గణపతుల ఆశీస్సులు వేడుకొంటున్నాము. ప్రూఫులు చూడటంలో అధికంగా శ్రమించిన బ్ర.శ్రీ. రాంభొట్ల వేంకట సోమయాజులు (దహరానంద నాథ, శ్రీ చక్రపీఠం), శ్యామ ప్రియ శ్రీ రావినూతల శ్రీరాములు, శ్రీ పూడిపెద్ది లక్ష్మణమూర్తి గార్లకు నమస్సుమాంజలులు. ప్రథమ ముద్రణలో అష్టమ శతకంలో 24వ శ్లోకం లేదన్న విషయాన్ని మా దృష్టికి తీసుకొనివచ్చిన చి॥ శ్రీనివాస్ అభిలాష్‌కు మా శుభాశీస్సులు. ఆ శ్లోకానికి తెలుగు తాత్పర్యం చక్కగా వ్రాసి ఇచ్చిన శ్రీ అప్పల సోమేశ్వర శర్మ గారికి మా కృతజ్ఞతలు. చిరంజీవి వసంత మాళవిక (సోని)కి శుభాశీస్సులు. శ్రద్ధగా డి.టి.పి. నిర్వహించిన శ్రీమతి యన్. వసంతకు శుభాశీస్సులు. ముఖచిత్రాలంకరణ గావించిన డా॥ విజయ రామారావు గారికి, శ్రీనివాస్ మరియు మహ్మద్ హనీఫ్ గార్లకు మా అభినందనలు. సకాలంలో చక్కగా ముద్రించిన విప్ల ప్రింటర్స్‌కి మా అభినందనలు.

హైదరాబాదు
30-12-2002
(భగవాన్ 123వ జయంతి)

**పరాశర యం. నరసింహం**
శ్రీమతి రమణ పుత్రి
వ్యవస్థాపకులు
శ్రీ రమణ మహర్షి భక్తమండలి

***



## ఉమాసహస్ర వైశిష్ట్యం

కావ్యకంఠ బిరుదాంకితుడు, సాక్షాత్ గణపత్యంశసంభూతుడు, ముని వరేణ్యుడు, మంత్రద్రష్ట, భారత స్వాతంత్ర్య పిపాసి కవి కుంజరుడు అయిన శ్రీ వాసిష్ఠ గణపతి ముని అపురూప సృష్టి 'ఉమాసహస్రం' ఇది స్తుతి వాఙ్మయంలో అత్యున్నత స్థానాన్ని అధిష్ఠించింది. ఉమాసహస్రంలో వేద, ఉపనిషత్, ఆగమ, తంత్ర శాస్త్ర రహస్యాలు నిక్షిప్తమై ఉన్నాయి.

గణపతి ముని తనకు స్వగురు లాభాన్ని అందించిన ఉమాదేవికి కృతజ్ఞతా సూచకంగా ఒక కావ్యసుమము సమర్పింప దలిచారు. ఆ కావ్యసుమమే ఉమాసహస్రము. ఉమాసహస్ర రచనా కాలంలో ఎన్నో చిత్ర విచిత్ర సంఘటనలు చోటు చేసుకున్నాయి. వాటిని పరిశీలిస్తే మనకు ఈ మహా గ్రంథము యొక్క గొప్పతనము, ఇది పరమేశ్వరికి ఎంత ప్రీతి పాత్రమో ద్యోతకమౌతుంది.

గణపతి ముని ఉమాసహస్ర కావ్య రచన 20 రోజులలో పూర్తి చేయాలన్న దీక్ష పట్టారు. తాను 20 రోజులలో పూర్తి చేయని పక్షంలో తన రచన పరదేవతకు ప్రీతిపాత్రం కాదని దాన్ని చించి పారవేయాలని సంకల్పించారు. ఈ తన అభిప్రాయాన్ని స్వగురువైన శ్రీ రమణులకు విన్నవించుకొని 20-11-1907 (కార్తీక బహుళ షష్ఠి మంగళవారము తేదీన ఉమాసహస్ర స్తబక బంధ దీక్ష పూనారు చూత గుహలో.

ప్రతి సాయంత్రం నాయన వ్రాత ముగిసే సమయానికి భగవాన్ శ్రీ రమణులు ఆ్రమ గుహకు వచ్చి వ్రాయబడ్డ ఘట్టాన్ని

నాయన ద్వారా విని కొంతసేపు కూర్చుండి వెళ్లేవారు. ఈ విధంగా నాయన స్తవకార్యభారం నిర్విఘ్నంగా కొనసాగటానికి శ్రీ రమణుల అనుగ్రహం తోడ్పడింది. ఈ విషయాన్నే నాయన శిష్యులైన ఘనాపాఠి, వాసుదేవశాస్త్రి ప్రశ్నిస్తే నాయన ఈ విధంగా సమాధానం చెప్పారు. ''ముక్తకంఠుడైనందులకతడు, ముక్త కంఠము నుండి వెడల బుచ్చిన దివ్యోపదేశమునకు నేను రెంటిని సమకూర్చిన పరదేవతకు కృతజ్ఞులమే. గావున మా యిరువురి కృతజ్ఞత నుద్దేశించి నేనీ కార్యమును సంకల్పించితిని. ఇందులో నాదొక పాలైనచో అతనిదింకొకపాలు. వాక్కులకూర్పు నాదైనచో, నాబుద్ధి గుహయందు ప్రేరణము నా గురువుది. అతడందరియందును గుహావాసి యనియే నా విశ్వాసము. ఆతత్త్వము సిద్ధము, పూర్ణము, వ్యక్తమగుటకే నేనీ స్తోత్రకర్మఫలము నర్థింతును.''

స్తోత్ర కర్మఫలంగా నాయన ఆశించింది శ్రీ రమణ మహర్షి యందలి సుబ్రహ్మణ్య తత్త్వ దర్శనము. అటువంటి ఫలాపేక్షతోనే రచన సాగుతుండగా ఒకరోజు నాయన భారతదేశంలో అప్పడు ఉన్న అన్నార్తిని తలచుకొని దానినివారణోపాయాన్ని అర్థిస్తూ, 'భిన్నాం భిన్నాం సుతరాం సన్నా మన్నా భావాదబితః భిన్నాం'' (ఈ శ్లోకము ఇంద్రాణి సప్తశతిలో చేర్చబడింది) అని ఒక పాదం వ్రాసేసరికి దేశంలోని ఆకలి అంతా తన పొట్టలోనే ఉన్నట్లుగా తోచి ఒకానొక ఆర్తి కలిగింది. అప్పడు 7 గంటలైంది. నాయన వ్రాతను ఆపి పరదేవతను స్మరిస్తూ కూర్చున్నారు. అప్పడు ఎచ్చెమ్మాళ్ (రమణ భక్తురాలు) ఇంటి దగ్గర ఒక విచిత్రం జరిగిందట. ఆమె పప్ప, బియ్యం వేరు వేరు గిన్నెల్లో వేసి పొయ్యిమీద పెట్టి కూర్చుంది. ఇంతలో ఆమె ఎదురుగా ఒక స్త్రీ



ప్రత్యక్షమై 'భక్తురాల గుహలో స్తవబంధ దీక్షాపరుడాకలిచే బాధపడుచూ నన్నము కొరకై ఎదురు చూచుచుండెను. అన్నము దించి వెంటనే పంపుము. ' ఈ దినమేమిటి విశేష' మని యన్నము తీసికొని వెళ్లువాని నడుగమను'' మని చెప్పి అంతర్ధానమైందట. ఈ దృశ్యం మాయమైన వెంటనే ఎచ్చెమ్మాళ్ పొయ్యి వైపు చూచి అన్నము, పప్ప ఉడికి సిద్ధమై ఉండటం చూసి ఆశ్చర్యపోయిందట. వెంటనే ఒక విద్యార్థి బాలుని ద్వారా నాయనకు భోజనం పంపి వానికి అడుగ వలసిన ప్రశ్న చెప్పిందట. బాలుడు వెళ్లి వడ్డించిన అన్నాన్ని చూసిన వెంటనే నాయన ఆకలి మాయమైంది. కానీ వడ్డింపబడినది వ్యర్థం కాకుండా ఎట్లో కొంచెం తిని బాలుని పంపివేశారు. ఆ బాలుడు అడిగిన ప్రశ్నకు నాయన నవ్వుకొని 'క్షుత్తే విశేష'మని బదులు చెప్పారు. కానీ దేశమందు శత్రువులచే కల్పింపబడ్డ క్షుద్బాధను నివారించటానికి దేవత సంసిద్ధురాలై ఉన్నదన్న రహస్యం మరియొక గంటకు ఎచ్చమ్మ చెప్పిన కథ నుండి నాయన అన్వయించుకొని సంతుష్టాంతరంగుడయ్యారు.

నాలుగైదు రోజులలో ఉమాసహస్ర దీక్ష ముగుస్తుందనగా నాయన కుడి చేతి బొటన వేలిపై గోరు చుట్టువంటి పుండు వచ్చి రచనను సాగనీయలేదు. ౧౯వ రోజు సాయంత్రానికి నాల్గవ వంతు గ్రంథం మిగిలిఉంది. ౨౦వ రోజు ఉదయం వైద్యుడు వచ్చి శస్త్ర చికిత్స చేసి కట్టుకట్టారు. తద్వారా ఆరోజు కూడా రచన సాగలేదు. ఆనాటి సాయంత్రం శిష్యులు వచ్చి వేదాంతాగమ రహస్యాలతో అద్భుతంగా రచించబడుతున్న ఈ పవిత్రగ్రంథాన్ని పుండు నెపంతో చించి పారవేయవద్దని, మీరు ఆశువుగా పూరించి ఈ గ్రంథాన్ని నష్టం కాకుండా కాపాడండి అని వేడుకొన్నారు. అది విన్న నాయన

'భువనేశ్వరీ మధుకటాక్షమును, తద్వారమున కావ్యకంఠ బిరుదమును బ్రాప్తింపజేసిన యాశుకవితా ప్రజ్ఞను నేనీ కార్యమందు కైంకర్యమొనర్చని లోటు దీర్చుటకే గాబోలు గ్రంథమందామె లోటును కల్పించి, యీ శిష్యుల ద్వారా హెచ్చరించుచుండెను. నిజమే, ఆమె యనుగ్రహ ప్రసాదమైన నాయీ అసాధారణ వాగ్ధార యామె కత్యంత ప్రీతిదాయకమగుటలో సందేహము లేదు. కనుక నేనీ గ్రంథమందు మిగిలియున్న భాగమును నాశువున బూరించెదను గాక. గురు కటాక్షము నాకిందు తోడ్పడుగాక!''

ఇట్లు ఆలోచించి నాయన రాత్రి 8 గంటలకు 5గురు లేఖకులను, వ్రాత సామాగ్రిని తీసికొని రమ్మని శిష్యులతో చెప్పగా వారి సంతోషించారు. రాత్రి 8 గంటలకు 5గురు లేఖకులు వ్రాత సామాగ్రితో సహా వచ్చి కూర్చున్నారు. శ్రీ రమణ భగవానులు కూడా విచ్చేసి నాయన వెనుక కూర్చున్నారు. పూర్తి చేయవలసిన స్తబకములు 10. వాటి యందు 25 శ్లోకముల చొప్పన 250 శ్లోకములు, 1000 పాదములు మిగిలి ఉన్నాయి. నాయన లేఖకులను 5గురిని వేర్వేరు వృత్తములు వ్రాయమని ఒకేసారి 5 స్తబకాలని పూరింపసాగారు. ఈవిధంగా రచించటం సామాన్యులకు కష్టంకానీ, ఆశుకవితా పితామహులు కావ్యాలను కంఠమందు ధరించిన ముని వరేణ్యులకు కష్టమా? 200 నిమిషములలో గ్రంథరచన ముగిసింది. ఇది చూసి ప్రేక్షకులు, లేఖకులు సాక్షాత్ గణపతి అపురూప మహిమను చూపిన నాయనను మెచ్చుకొంటుండగా, గాఢ సమాధి నుండి శ్రీరమణులు మేల్కొని ''నాచే చెప్పబడినదంతయు వ్రాసికొంటిరా? అని ప్రశ్నించి అక్కడ కూర్చున్న వారికి గగుర్పాటును కల్గించారు. నాయన మాత్రం



ఏమాత్రం ఆశ్చర్య పడకుండా తాననుకొన్నటువంటి గుహేశతత్త్వము శ్రీరమణుని యందు విశదమైనదని సంతోషించి 'చిత్తము. నేను దానినంతను శ్రద్ధగా గ్రహించి, చెప్పి, యిప్పుడే గ్రంథమును ముగించితిని'' అని ప్రత్యుత్తరమిచ్చారు. అది విని 'సరి, మంచిదని' ఆశీర్వాద పూర్వకముగా గురు రమణులు ఆశ్రమగుహను వీడారు.

గణపతి మునీంద్రులు మొదటి 750 శ్లోకములను చాలా సార్లు మార్పులు చేశారు. కానీ చివరి 250 శ్లోకాలలో ఏమాత్రం మార్పు చేయలేదు. కారణం అవి తమ గురువరేణ్యులు, గుహావతారియైన శ్రీ రమణుల అదృశ్య వాక్కులు. ఈ విధంగా తనయులిద్దరు (రమణ గణపతులు) కలిసి తల్లియైన ఉమకు చేసిన స్తోత్రమాలిక, వాక్‌నీరాజనమే ఈ ఉమాసహస్రము. ఇది రమణ గణపతుల సమష్ఠి రచన.

అంతేకాక గణపతిమునీంద్రులే ' ఉమ ' అన్న పదానికి ఉ = శివుని యొక్క, మ = మానశక్తి అని నిర్వచించారు. అదే విధంగా ఆ శక్తి ప్రవాహమే శ్రీ రమణగణపతుల మధ్య జరిగి ఉమాసహస్రమనే రూపం దాల్చింది.

అదీకాక నాయన స్వయంగా అనుభవించినటువంటి ఈ శక్తి ప్రవాహాన్ని ( కుండలినీ) కూడా కొన్ని స్తబకాలలో వ్యక్తపరిచారు. ఇది యోగ సాధకులకు ఎంతో ఉపయుక్తమైనటువంటిది. సహస్రార శక్తి ప్రవాహమే ఉమాసహస్రము.

జ్యోతిశ్శాస్త్ర, మంత్రశ్శాస్త్ర, ఆయుర్వేద రహస్యాలు ఎన్నో ఇందు నిబద్ధించబడ్డాయి. సాహిత్యపరంగా కూడా ఎన్నో నూతన ప్రయోగాలు ఇందు చేయబడ్డాయి. సాహిత్య దర్పణ గ్రంథాలలోను, అలంకార శాస్త్ర గ్రంథాలలోను, చెప్పబడ్డటువంటి ఉపమానాలు, అలంకారాలు మనం

ఇందు దర్శించవచ్చు. ఇటువంటి ప్రయోగాలు మరేయితర కవుల రచనలలోను కనపడవు. అటువంటి అలౌకిక, అలబ్ధమైనటువంటి ప్రయోగాలను మనము ఇందులో చూడగల్గుతాము. కాగా తాను దర్శించినటువంటి మంత్రాలను కూడా ఇందులో పొందుపరచి మంత్రదీక్షాపరుల సందేహాలను తీర్చారు. సాధకులకు సాధన విషయంలో కావలసిన మెలుకువలను కూడా ఇందు గుప్తపరిచారు. ఇటువంటి స్తోత్రకావ్యం 'నభూతోనభవిష్యతి' ఇది వేదతుల్యం ఉమా అనుగ్రహం పరిపూర్ణంగా ఉన్నటువంటి మహోత్కృష్ట, మహాద్భుత, మహిమాన్విత గ్రంథరాజము. భక్తుల పాలిటి కల్పవృక్షము.

వేదాలలో ఏది గాయత్రిగా కీర్తింపబడినదో ఆమెయే ఉపనిషత్తులలో ' ఉమ'గా వర్ణింపబడింది. కేనోపనిషత్తులో ఇంద్రునికి, హైమవతికి జరిగిన సంభాషణ చిత్రమైనది.

భాసుర హేమా భరణాం బహు శోభామీశ్వర ప్రమోదకళా
మూర్తిం పావన కీర్తిం తాం హైమవతీ ముమా మాహుః

ఈ శ్లోకంలో బహు శోభాం, హైమవతీం, ఉమ అనే పదాలు కేనముతో సంవదింపబడినవి. ఇంద్రునికి ఉమాదర్శనమైనది గణపతి మునికి ఉమాదర్శనమైనది. ఆ దర్శనానుభూతితో కలిగిన ఆనందోద్రేకంతో ఈ ఉమా సౌందర్య వైభవాన్ని కీర్తించారు. ఇందులో స్తుతి, కవితా సౌందర్యము, మంత్ర రహస్యములు ముప్పిరి గొన్నవి. కాగా ఈ కావ్యమొక ప్రయాగతీర్థము వంటిది.

ఇటువంటి గ్రంథరాజము పునర్ముద్రణ జరగటం కూడా ఆశక్తి యొక్క అనుగ్రహమే.

**- దామెర్ల వసంతమాళవిక (సోని)**



''వ్యాకరణాలంకార చక్రవర్తి'' – ''సాహిత్య విశారద''
**ఆచార్య అప్పల్ల సోమేశ్వర శర్మ**
ఎం. ఏ., పి. ఓ. ఎల్.,
(విశ్రాంత సంస్కృతాచార్యులు – ఆంధ్ర విశ్వవిద్యాలయం)

**గౌరవాధ్యక్షులు :**
శ్రీ గీతా ప్రచార సమితి
శ్రీ గీతా సత్సంగము
శ్రీ కావ్యకంఠ పీఠము



శ్రీ

# ఆనంద నివేదనము

1. **శ్రీ గణపతి:** ఇది నామకరణ సమయంలో తల్లిదండ్రులు వ్రాసిన పేరు
2. **శ్రీ గణపతి శాస్త్రి :** సాహిత్యాన్ని, శాస్త్రాలను ఆపోశనం పట్టిన తర్వాత, పండితులు పెట్టిన పేరు.
3. **కావ్యకంఠుడు :** నవద్వీపంలో కవి పండితులందరున్న, వీరి కవితా వైభవానికి ముగ్ధులై, ముక్త కంఠంతో ఇచ్చిన బిరుదనామధేయం.
4. **గణపతిముని:** హైదరాబాదు ఆది హిందూ సంఘమువారు నాయన సంఘసేవకు మెచ్చి హైదరాబాదు నగర పుర వీధులలో పల్లకిలో ఊరేగించి ఆది హిందూ భవనం నందు **'ముని'** బిరుదు ప్రదానం చేశారు.
5. **మహాతపస్వి :** అసంఖ్యాకమైన పుణ్య క్షేత్రాలలో, అసాధారణమైన తపస్సు వల్ల, అలవోకగా అందిన దీక్షా నామధేయం.
6. **దేశాభిమాని :** ''కాంగ్రెస్''లో చేరి, భారతదేశ స్వాతంత్ర్యానికి, త్రికరణ శుద్ధిగా పాటుపడిన స్వాతంత్ర్యయోధుడు.
7. **సంఘ సంస్కర్త :** అస్పృశ్యతా నివారణం, రజస్వలా వివాహం, మొదలైన వాటిని ఆనాడే సమర్థించిన మహా మనీషి. సంస్కృత భాషను, భారత రాజ్యాంగాన్ని కాలానుగుణంగా సంస్కరించిన మహా మేధావి.

౮. **ద్రష్ట :** ఋగ్వేద మంత్రాలకు దీటైన మంత్రాలను దర్శించిన ఋషి.

౯. **విమర్శకుడు :** వేద వేదాంగాలను సూక్ష్మంగా, నిశితంగాను పరిశీలించి నిగ్గు తేల్చిన నిశిత బుద్ధి.

౧౦. **కవి:** ''క్రాంత దర్శి'' అనే పదానికి అన్వర్థమైన, సముచితమైన కవితా వైభవం గల ప్రతిభాశాలి.

ఇవన్నీ కలిసి మూర్తీభవించిన మహాపురుషుడు **శ్రీ అయ్యల సోమయాజుల గణపతిశాస్త్రి** – శ్రీ భగవాన్ రమణ ముని అంతేవాసి – **''నాయన''** వీరి ప్రతిభాఫలమే **" ఉ మా స హ స్ర ము "** జగదంబా మందహాస వీచికా సహస్రము – అగణ్య శ్రీ మాతృ– వరివస్యా సహస్రము. భక్తజన కల్ప వృక్షము.

నేడు ఈ సంస్కృత మహాకావ్యాన్ని మరల సర్వాంగ సుందరంగా **' శ్రీ రమణ మహర్షి భక్త మండలి '**, హైదరాబాద్ వారు ముద్రించటం సర్వదా అభినందనీయం. ముఖ్యంగా కావ్యకంఠీయులకు 'కంఠాభరణం!' ప్రత్యేకంగా నాకు 'శిరోభూషణం' అయితే ఈ కావ్యానికి రావలసినంత ప్రచారం రాలేదు. అది కవి పండితులు చింతించవలసిన విషయం. బహుముఖంగా కృషి చేసి **''ఉమాసహస్ర వైభవాన్ని''** సహృదయులకు అందించవలసి ఉంది. కాలక్రమంలో అది తప్పక జరగాలని మనసారా ఆశిస్తున్నాను. **నా ఆనందాన్ని ఉమా సహస్రానికి ఆనంద నివేదనగా అర్పిస్తున్నాను.**

**విశాఖపట్నం - 13** **కావ్య కంఠీయుడు**

**30-11-2002** **అ. సోమేశ్వర శర్మ**

శ్రీ చిత్రభాను కార్తీక బహుళ ఏకాదశి

స్థిరవారము



**ప్రభావ్యాఖ్యాతృభిః శ్రీ కపాలిశాస్త్రి భిర్విరచితా – స్తబక - వృత్త - విషయసూచికా - శ్లోకాత్మికా !**

సైషాస్తుతి రుమాందేవీ మధికృత్య మహాత్మనా ।
శతకైర్దశభిర్గీతా చతుఃస్తబక సమ్మితైః ॥ 1
అత్రస్థవిషయాన్ సర్వాన్ వృత్తానిచ యథాక్రమమ్ ।
సఙ్కీర్తయామః పఠతాం కణ్ఠస్థ పదలబ్ధయే ॥ 2
ఆర్యాభిరాద్యే స్తబకే వ్యోమాత్మాశ్రీ తనుర్నుతా ।
సర్గాది వర్ణసంప్రోక్తం ద్వితీయే పఞ్చచామరైః॥ 3
తృతీయే తనుమధ్యాభిః సదేహాయాశ్చ సాధనమ్ ।
చతుర్థే గీతిభిర్గీతా ఆధ్యాత్మిక విభూతయః ॥ 4
ఉపజాతిభిరుద్వాహః పార్వత్యాః పఞ్చమేస్మృతః ।
షష్ఠేతు మదలేఖాభిః ర్మహాభాగ్యం జగత్ప్రువః ॥ 5
మాతురాకాశదేహాయా మాతృకాదివిభూతయః ।
వసన్తతిలకావృత్తైః సప్తమే స్తబకేనుతాః ॥ 6
అష్టమేఽనుష్టుభః శుభ్రాః ప్రణాతాభీష్టదాయినీమ్ ।
చణ్డికాముపతిష్ఠన్తే చరిత్ర త్రయభాసినీమ్ ॥ 7
నవమేస్తబకే రమ్యే తమస్తాపహరం పరమ్ ।
మన్దస్మితం మహేశ్వర్యా ఆర్యాభిరభివర్ణ్యతే ॥ 8
వృత్తైః కేశాదిపాదాన్తం సౌన్దర్యం లలితాభిధైః ।
తథా పాదాది కేశాన్తం ఆర్యాభిర్భువనోత్తరమ్ ॥ 9
అభివర్ణితమమ్బాయా ద్వయోస్తబకయోః స్తతః ।
రథోద్ధతాభిః శృఙ్గార వర్ణనం ద్వాదశే కృతమ్ ॥ 10
త్రయోదశే జగన్మాతుః కటాక్ష ఉపజాతిభిః ।
చతుర్దశేఽథస్తబకే శస్తాభిరుపగీతిభి ః ॥ 11

కాళీ గౌరీ పరాదేవీ గీతాకుణ్డలినీ తథా
ఉదీర్ణా స్వాగతం దేవ్యా స్వాగతాభిరనన్తరే ॥ 12
కుమారలలితా వృత్తైరధ్యాత్మం శక్తివైభవమ్
షోడశేవివృతం సర్వమథ సప్తదశే పరా ॥ 13
శక్తిశ్చమ్పకమాలాభిర్ద్వి వ్యామదకరీస్తుతా ।
ప్రహర్షిణీభిర్ధారాభిర్ద్వి రామష్టాదశేత్వథ ॥ 14
కుణ్డలిన్యాః సముల్లాసశ్చిత్రో వ్యాఖ్యాయతే సతామ్
తథారూప విశేషాణాం సాక్షాత్కారశ్చ కీర్త్యతే ॥ 15
ఏకోనవింశే స్తబకే లలితా యామహత్తరమ్ ।
ప్రమాణికాభిరగ్ర్యాభిర్ధ్యేయం రూపం ప్రగీయతే । 16
మణిబన్ధైస్త దావింశే సర్వసారమయీస్తుతా ।
ఏకవింశే హరార్ధాఙ్గీం సమ్ప్రగాయన్త్యనుష్టుభః ॥ 17
వియోగినీభిర్ద్వావింశే గీతం హరకుటుమ్బకమ్
అథప్రకీర్ణకా తత్రత్యేకా నరమనోరమా ॥ 18
గాయత్రీగర్భితాన్యాతు సుప్రతిష్ఠాసరత్ ప్రభా
క్షేత్రమాలేన్ద్రవజ్రాభిః పఞ్చవింశే ప్రగీయతే ॥ 19
షడ్ వింశే దోధకైర్గీతామాతాపితరు చామ్బికా
ప్రచణ్డచణ్డీంగాయన్తి శిఖరిణ్యస్త్వనన్తరే ॥ 20
వసన్త తిలకా వృత్తైరష్టావింశే మనోహరైః
ఉజ్జ్వలం స్తబకే గీతం రేణుకాద్యభివర్ణనమ్ ॥ 21
మదలేఖాభిరేకోనత్రింశే నవవిధం లఘు
అనర్ఘం భజనం గీతం భక్తలోకముదావహమ్ ॥ 22
త్రింశేప్రమాణికావృత్తైర్మాతుర్మానసపూజనమ్
ఏకత్రింశేఽమ్బికానామ్నాం మహాత్మ్యము పజాతిభిః 23
ఆర్యాగీతిభిరాఖ్యాతా భక్తిర్యోగోఽప్యనన్తరే ।



త్రయస్త్రింశేతు వంశస్థైర్జపో యోగోఽర్పణంతథా ॥ 24
హరిణీశక్వరీభ్యాంతుక్రమశః ప్రార్థనాద్వయోః ।
తథాతిశక్వరీభిశ్చషట్ త్రింశేతు ప్రకీర్ణకమ్ ॥ 25
వ్యాచక్షతేఽథతత్త్వాని సప్తత్రింశేత్వనుష్టుభః ।
తతో దశ మహావిద్యాః పాదాకులక గీతయః ॥ 26
ఏకోనచత్వారింశేతు స్తబకే జగతీసువః ।
మహిమావ్యోమ దేహాయా ఇన్ద్రవజ్రాభిరీడితః ॥ 27
చత్వారింశేన్తిమేస్తోత్రే పురుషార్థకరం పరమ్ ।
దైవగీతం మహాసారం పావనానాంచ పావనమ్ । 28
ఇత్థం సహస్రం పద్యానా, మధికృత్వాఖిలేశ్వరీమ్ ।
గీతం ప్రశస్తం మహతాం మాననీయేన సూరిణా ॥ 29
వృత్తేన రత్యాభారత్యా ప్రతిభాన మహీయసా
తపసోఽర్జితయాకణ్ఠం గతయా కావ్యవేధసా ॥ 30
నిర్మితారతి నిష్పత్తి భూరమ్బాపాద పద్మయోః
స్తుతిః కామదుమా సైషాకృతిర్గణ పతేర్గురోః ॥ 31
వేద శాస్త్రాది విద్యాబ్ధిలోడనేన మహాత్మనా ।
స్తోత్ర సాహిత్యమమృతం భూసు రేణ సమాహృతమ్ ॥ 32
సేవ్యతాం కావ్యరసికైర్భజ్యతాం భజనార్థిభిః ।
మహత్త్వకాఙ్క్షిభిః సద్భిరిదమాద్రియతామితి ॥ 33
వ్యాఖ్యాం సహాయామాబధ్య ప్రభామేనాం మునేర్గిరామ్
కృతకృత్యోఽస్మి తస్యాస్తేవాసీ పుత్ర ఇవ ప్రియః ॥ 34
సేయం ప్రణీతా సాహిత్యగుణాలఙ్కారసారగా
జగదమ్బాపద ప్రేమరసావిర్భవ జీవనా ॥ 35
అనృణ్యంలేశతోవాఽసి గురోర్గన్తుం ప్రకల్ప్యతామ్ ।

ఇతి యత్నోఽయమారబ్ధస్సమ్పూర్ణ స్తత్ప్రసాదతః॥ 36
నపాణిత్యం ప్రకర్షోఽత్ర నవాతస్య ప్రకాశనమ్।
విద్యాసన్తాన విచ్ఛేదవారణం మూలకారణమ్॥ 37
అధీతస్తా తపాదేభ్య స్స్వాధ్యాయస్సానుశాఖినా
బాల్యేకావ్యాని, శాస్త్రంచ, తథాశబ్దానుశాసనమ్॥ 38
శ్రీ విద్యాచమయా లబ్ధాతథైవ పితృపాదతః।
అథ దైవప్రసాదేన ప్రాప్తాద్ గణపతేర్మునేః॥ 39
సాహిత్య శాస్త్ర విజ్ఞానం దర్శనానాంగతీరపి।
దేవతాతత్త్వమీమాంసాం మన్త్ర యోగస్యసాధనమ్॥ 40
వేదార్థ పద్యాంగహనానాం రమణం పరమం గురుమ్।
సర్వాణ్యేతాని సమ్ప్రాపం గురునాథాద్గిరాంపతేః॥ 41
తదత్రగుణలేశశ్చేద్ రచితాయాం కపాలినా।
సమర్ప్యాశ్చస్త త్రగురవో హేతవః పురుషాత్రయః॥ 42
గురుర్విశ్వేశ్వరో జీయాజ్జీయాద్ గణపతిర్గురుః।
రమణో మునిరాట్ జీయా- జ్జీయాత్ సవరమోగురుం॥ 43
ఇదప్రసూః పరాజీయాదుమాజీయాత్ పురాతనీ।
ఉమాసహస్రమాసూర్యం జీయాజ్జీయాత్ ప్రభోజ్జ్వలమ్॥ 44

ఇతి - శ్రీ మహర్షి రమణ భగవత్పాదాసుధ్యాత శ్రీ భగవద్ వాసిష్ఠ
గణపతిముని ప్రవరాన్తేవాసినః, పూర్ణయోగాచార్య
శ్రీమదరవిన్ద భగవత్ పాదానుధ్యాతస్య, భారద్వాజస్య
విశ్వేశ్వరసూనోః కపాలినః కృతి ఉమాసహస్ర
ప్రభాఖ్యా ఉమా సహస్రవ్యాఖ్యా సమాప్తా.

***



# విషయసూచిక


| స్తబక సంఖ్య | విషయము | శతక సంఖ్య | దాని యందలి స్తబక సంఖ్య | పుట సంఖ్య మెదలు |
|---|---|---|---|---|
| 1 | ఉమా స్వరూప నిరూపణ | 1 | 1 | 1 |
| 2 | శివ శక్తుల భేదాభేద భావ నిరూపణ | | 2 | 27 |
| 3 | మాయా ప్రభావ వివరణము | | 2 | 57 |
| 4 | కుండలినీ ప్రబోధము | | 4 | 72 |
| 5 | మాతృదరహాస విలాసము | 2 | 1 | 97 |
| 6 | విశ్వ వైభవ సంపత్తి | | 2 | 121 |
| 7 | ఆకాశ శరీరిణియగు ఉమా విభూతులు | | 3 | 136 |
| 8 | మహిషాసుర మర్ధిని ( చండిక) కీర్తనము | | 4 | 161 |
| 9 | తమోపహర-దేవీ మందహాసము | 3 | 1 | 177 |
| 10 | దేవీ కేశాది పాదాంత సౌందర్య వర్ణనము | | 2 | 195 |
| 11 | పాదాది కేశాంత స్తుతి | | 3 | 214 |
| 12 | పార్వతీ పరమేశ్వర శృంగార రసోల్లాసము | | 4 | 228 |
| 13 | కటాక్ష స్తబకము | 4 | 1 | 246 |
| 14 | దేవీ విశ్వరూప సందర్శనము | | 2 | 264 |
| 15 | అగ్నిష్టోమము - ఆధ్యాత్మిక రహస్యము | | 3 | 280 |
| 16 | శక్తి విలాస న్యాసము | | 4 | 300 |
| 17 | మదకరియగు దేవియొక్క స్తుతి<br>అమృత మథన తత్త్వము | 5 | 1 | 312 |
| 18 | రూప విశేష ధ్యాన ప్రయోజనము<br>కుండలినీ విలాసము | | 2 | 327 |

| | | | | |
|---|---|---|---|---|
| 19 | ధ్యానింపఁదగిన లలితా స్వరూప గానము | | 3 | 341 |
| 20 | దేవీ విభూతిరూపస్తోత్రము | | 4 | 351 |
| 21 | శివార్ధాంగీ స్తుతి | 6 | 1 | 364 |
| 22 | శివ కుటుంబ కీర్తనము | | 2 | 377 |
| 23 | గాయత్రీ మంత్రాక్షర గర్భిత వివిధ విషయవర్ణనము | | 3 | 389 |
| 24 | ప్రకీర్ణక రూపమగు దేవీ ప్రభావ వర్ణనము | | 4 | 399 |
| 25 | దివ్య క్షేత్రమాలాస్థిత దేవీరూపస్తుతి | 7 | 1 | 408 |
| 26 | అపీతకుచాంబికా స్తవము | | 2 | 422 |
| 27 | ప్రచండ చండీ కీర్తనము | | 3 | 436 |
| 28 | రేణుకాది వర్ణన గీతము | | 4 | 455 |
| 29 | నవవిధ భజనగానము | 8 | 1 | 469 |
| 30 | మానస ( అధ్యాత్మ) పూజా కీర్తనము | | 2 | 480 |
| 31 | భగవతీ నామమహిమాభి వర్ణనము | | 3 | 493 |
| 32 | యోగి - భక్తి భేదము. హవన భేద నిరూపణము | | 4 | 506 |
| 33 | జపయోగాది విధానము | 9 | 1 | 521 |
| 34 | భరతఖండ క్షేమప్రార్థన | | 2 | 537 |
| 35 | కటాక్షప్రార్థనము, భక్తి పోషణము | | 3 | 552 |
| 36 | వివిధ రూపయగు భగవతీస్తోత్ర గీతి | | 4 | 565 |
| 37 | తత్త్వసిద్ధాంతప్రతిపాదనము | 10 | 1 | 576 |
| 38 | దశమహావిద్యా ప్రదర్శనము | | 2 | 598 |
| 39 | జగజ్జననీ మహిమాభివర్ణనము | | 3 | 612 |
| 40 | పావన దైవగీతము | | 4 | 627 |


***



ఓమ్ నమోభగవతే శ్రీరమణాయ.

శ్రీ భారతీ దేవ్యై నమః

# శ్రీ గణపతి మునిచరిత్ర సంగ్రహము

సకలవేద శాస్త్రార్థ గర్భితమును, నిగూఢార్థతత్త్వ వివరణచాతురీ సమన్వితమును, అపూర్వ విషయకథనోల్లసితమును, గంభీర భక్తియోగ సమున్మీలితమును, శ్రీరమణ భగవత్పాద శుభానుగ్రహ ప్రభోచ్చాలితమును, ఉమా స్తోత్రరూపమును, నగు నీ మహాకావ్యము – ఉమా సహస్రమను పేరఁ బ్రసిద్ధమగుచున్నది.

''ఉమ – పురాణప్రసిద్ధయు దేశకాలాది పరిచ్ఛిన్నయునగు పార్వతి మాత్రమేకాదు, ఆమె అజరయు, నమరయు ననిర్వాచ్యయు, నపరిచ్ఛిన్నయునగు పరమేశ్వర మానశక్తి, అని యిందుగ్గడింపఁబడుట వలన ''పరమేశ్వర శక్తియే ఉమ'' అను నంశమిందు స్పష్టీకరింపబడినది. ఉమా భిధయగు నా మహాశక్తిని గూర్చి రచింపఁబడిన సహస్ర (వేయి) శ్లోకములను గలిగియుండుట చేత నీ మహాకావ్యము ' ఉ మా స హస్ర' మగుచున్నది.

స్తోత్రసాహిత్య రూపమగు నీ మహా కావ్యమును రచించిన భగవంతుఁడగు వాసిష్ఠ గణపతిముని – కావ్యకంఠ పదలాంఛనుఁడు, మహాచార్యుఁడు, తపశ్శాలి, నైష్ఠికశిఖామణియును, మాననీయచరితుఁడునునగు నీ మహాశయుని మేధామయియగు జీవితప్రభ – సర్వతోముఖి. కావుననే బహుమార్గములఁబ్రసరించి ప్రతి మార్గము యొక్కయు నవధి నధిగమించినది.

వేదములు, శాస్త్రములు, తపము, జపము, కవిత్వము, అనునవి నిసర్గ జ్వలితమగు నీ మహాత్ముని ప్రజ్ఞను సముజ్జ్వలింపఁజేసి జీవితమును సార్థకము

నొనర్చినవి. కావుననే రాష్ట్రీయ విషయములు. లోకవార్త, సంఘక్షేమము, ధర్మోద్ధారము, అస్పృశ్యత, ఇత్యాది విషయములం దితని చిత్తము తగులువడినను గూడ నందుఁ గొంతకాలమే ప్రసరించి సంఘకైంకర్యముఁ జేసి తదుపరి నిరంతరము జపతపోనిష్ఠమే యగుచుండెడిది.

ఉమాసహస్ర వ్యాఖ్యాతయగు బ్రహ్మశ్రీ కపాలిశాస్త్రిగారిచే నిటీవల నిబంధింపఁబడిన వాసిష్ఠవైభవమను సంస్కృత గ్రంథమునం దీతని చరిత్రాంశము కొంత విపులముగ నున్నది. అందు ప్రకటింపఁబడని జీవిత విశేషము లింకను గొన్ని కలవని కొందఱు మిత్రులు చెప్పుచున్నారు. (అవి శ్రీ గణపతిముని శిష్యులగు శ్రీ గుంటూరు లక్ష్మీకాంతము గారిచే ''నాయన'' అను కృతియందు **19** లో ప్రకటింపఁబడినది.

ఆజన్మ సిద్ధయు, అసాధారణియు, లోకోత్తరకవితా ప్రకాశికయునగు నీతని ప్రతిభ – పాఠక మహాశయుల కించుకయైనను గోచరింప వీలగునను నాశయమున నాగరీలిపియందుఁ బ్రకటితమైన ఏతన్మూలమగు నుమాసహస్రమున బ్రహ్మశ్రీ కపాలి శాస్త్రి గారిచేఁ బ్రదర్శింపఁబడిన రీతి నించుక యనుసరించి శ్రీ వాసిష్ఠగణపతి ముని చరిత్రాంశము నిందించుక స్పృశించుచున్నాను.

ఈ మహాకవి జన్మస్థలం మాంధ్రరాష్ట్రమునందలి విశాఖపట్టణ జిల్లాయందలి బొబ్బిలి సంస్థానమునందున్న 'కలవరాయి' (కుముదోపల) త త్పూర్వులు చోళదేశీయ కుంభ ఘోణనగర ప్రాంతమందున్న 'వలంగిమాన్' అగ్రహార వాసులు. ఋగ్వేదులు, కౌండిన్యసగోత్రులు. రెండు వందల సంవత్సరముల క్రిందటనే వారీయాంధ్రదేశమున కరుదెంచిరి. వీరియింటి పేరు అయ్యల సోమయాజుల వారు. ఇతని తండ్రి అయ్యల సోమయాజుల నరసింహశాస్త్రి, సద్గృహస్థుఁడు, కాశీక్షేత్రమున కరిగిన యితనికి దేవతాప్రసాద సూచకమగు నొక దివ్య దర్శనము కలిగెను. అచట నీయన విఘ్నేశ్వర సన్నిధియందుండునపుడు, ఒక శిశువు గణాధిపతి విగ్రహమునుండి యితని సమీపమున కరుదెంచి తిరుగ వెంటనే యా విగ్రహమునందంతర్భవించెను.



తదుపరి వారణాశి నుండి యితఁడు కలవరాయికి రాఁగానే మధ్యమ పుత్రుఁడగు నితఁడు జన్మించెను. మఱియు ననేకములగు నిదర్శనముల చేత నితఁడు గణపత్యంశ సంజాతుఁడను దృఢనిశ్చయము గల నరసింహశాస్త్రి యితనికి గణపతి యను నామము నిడెను.

ఆరేండ్ల వయస్సు వచ్చుపఱకు నితని శరీరము రోగాక్రాంతమై యుండెను. ఆఱవయేడు రాఁగానే నిమిత్తమాత్రమగు చికిత్సావిశేషము చేత రోగ నిర్ముక్తుఁడగు నీ బాలుని ధీప్రకాశము వెంటనే వ్యక్తమై విలసిల్లుట కారంభించెను. ఏతద్వంశీయులగు పూర్వులవలెనే యితని తండ్రికూడ ఆయుర్వేదమునందును, దైవజ్ఞతంత్రము నందును, తంత్ర శాస్త్రమునందును గూడ విశారదుఁడై యుండెను. శ్రీ విద్యోపాసన ఏతత్కుఁజుల కులధనము, నానాశాస్త్రజ్ఞమగు వీరి కులమున నుదయించిన గణపతిని ప్రాక్తనసంస్కారులవలెనే జ్యోతిషాది విద్యలు కూడ స్వయముగా వరించినవి. పదవయేటను గణపతి పంచాంగమును గుణించెను. పండ్రెండవ యేట మేఘ సందేశ కావ్యము ననుసరించి భృంగసందేశకావ్యమును రచించెను.

నిరంతర కవితోపాసకుఁడగు నీ బాలకవి పదునాల్గవయేటనే కవితను వశీకరించుకొని, వయోనురూపమును రమణీయమును నగు కవితౌద్ధత్యమును ప్రదర్శింపఁదొడగెను.

అనాటి పద్యము నొకదానిని జూడుఁడు!
ఇహ కేషాంచిదేషాచే న్నసన్తోషాయ కాకలీ ః
కిమానన్దాయ కాకానాం బాలకోకిల కాకలీ ॥

''బాలకోకిల కాకలీ – కాకులకానంద దాయకముకానట్లు, నాయాకవిత కొందఱు లోకులకు సంతోషదాయకముకానిచో మాకు లోపమేదియును లేదు'' కావ్యాభ్యాసమును ముగించి, వ్యాకరణ – అలంకారములను నేర్చుకొనుచుండునపుడే. వాల్మీకి – వ్యాసుల, రామాయణ – మహాభారతములను సవిమర్శముగ, దిలకించెను.

మహాభారతమును మాత్రము పలుసారులు పఠించెను. తత్పఠనము చేతనే యీ బాలకవి ధీవిశేషము సువ్యక్తమయ్యెను. అప్పటికే యీతనికి వివాహమయ్యెను. తపస్సే సర్వమును సాధించుననను దృఢనిశ్చయమున, మహత్త్వము నభిలషించి, తపోభిలాషియగు నితఁడు తండ్రియను మతిఁగొని తీర్థయాత్రనొనర్చుట కారంభించెను.

పదునెనిమిది యేండ్ల యీడుగల యీ కవికుమారుఁడు భువనేశ్వరము మొదలగు క్షేత్రముల కరిగి తపస్సు నొనర్చుచుండెను. తదుపరి కాశీ క్షేత్రమునందు విశ్రుతపాండిత్యులగు శివకుమార పండితులతోడి పరిచయభాగ్య మీతనికిఁ గలిగెను. గౌడ (వంగ) దేశమున విఖ్యాతమగు నవద్వీపనగరమున పాండిత్య పరీక్షకై పండితసభ జరుగునని విని సుహృత్ ప్రేరణమున శివకుమారపండిత దత్తమును, పరీక్షా ప్రవేశ లాభసమభ్యర్థన పరమును, నగు పత్రమునుగొని నవద్వీపమున కరిగెను.

అచట పరిషత్ కార్యనిర్వాహకుఁడగు శితికంఠవాచస్పతి కాపత్రము నొసంగెను. పత్రికచివరన లిఖింపఁబడిన 'దేవాసుర సమీకేషు బహుషోదృష్ట విక్రమః' అను హనుమత్కీర్తన పరమగు రామాయణ శ్లోకార్థమును సమీక్షించి తృప్తుఁడయి వాచస్పతిమిశ్రుఁడీతనికి పరీక్షా ప్రవేశమునకై యనుమతి నొసంగెను.

పరిషద్ దివసము – వచ్చెను.

ఏకోవింశతి వర్షవయస్కుఁడగు మన యువకవి శరీరముచేఁ గృశించియున్నను సాహితీసంపదచే బలిసియుండెను. కావుననే లోకమునంతను తృణీకరించుచున్నట్లున్న దీప్తదృష్టులతోఁగూడ సభాభవనమునఁ బ్రవేశించెను.

అందు సముపవిష్టుఁడును, గంభీరాకృతియునగు నొకవృద్ధ పండితునిఁ జూచి పార్శ్వవర్తిని బిలిచి

'' ఈ మహాశయుఁడెవఁడు''

అని యడిగెను.



అతఁడే – పరీక్షకుఁడు, ఆశుకవి, అంబికాదత్తుడు. కావున నాప్రశ్నము నాలకించి తానే ప్రత్యుత్తరమును జెప్పు మిషతో పరీక్ష కారంభించెను.

ఈ కథ – ఆ బాల్య సిద్ధ కవితాఝరీ విలసితుఁడగు నీతని మహానుభావము నించుక యావిష్కరించును. అంబికాత్తుఁడు.

''సత్వరకవితా సవితా గౌడోహం కశ్చిదమ్బి కాదత్తః''

(నేనాశు కవితాజనకుఁడను (సూర్యుఁడను) గౌడుఁడను. నాపేరు అంబికాదత్తుఁడు.

గణపతి:–

''గణపతి రితికవికులపతి రతిదక్షో దాక్షిణాత్యోహమ్ ॥''

(నేను కవికులమున కధిపతిని, అతిదక్షుఁడను, దాక్షిణాత్యుఁడను, నన్ను గణపతియని పిలుతురు.)

అని పద్యమును బూరించి –

'నీవు అంబికకు దత్తుఁడవు మాత్రమే, నేనో ఔరాసుఁడను.' అని చమత్కరించెను.

విశే:– నీవు అంబికకు దత్తుఁడవు – నేను అంబికాసంభవుఁడను. అని భావము. అంబికాదత్తుని పద్యమున ''కవితాసవితా'' అనుచోటను మాత్రమే శబ్దాలంకారము గలదు.

గణపతి పద్యమున పతిరితి. పతిరతి, దక్షోదాక్షి, అనుచోట్ల శబ్దాలంకారములు గలవు.

తరువాత పరీక్ష – ఉపక్రమింపఁబడియెను. పద్య పూరణమునకై కొన్ని సమస్య లీయఁబడినవి. వానిలో రెంటిని మాత్రము ప్రదర్శించి గణపతికృతీతములగు పూరణములను విశదీకరింతును.

(1) స్తనన్త్రం పరిత్యజ్య వధూః శ్వశురమిచ్ఛతి ( కింత్వనవద్యచరితా) కోడలు పయ్యెదను విడిచి మామను గోరుచున్నది.

( కులటకాదు)

(౨) పిపీలికాచుమ్బతి చన్ద్రమణ్డలమ్.
చీమ – చంద్రమండలమును స్పృశించుచున్నది.
గణపతి యిందు మొదటిదాని నిట్లు పూరించెను.

( 1 ) హిడిమ్బా భీమదయితా నిదాఘే ఘర్మపీడితా (స్తన)

భీమదయితయగుట వలన కోడలగు హిడింబ. – వేసవియందు స్వేదపీడిత యగుటవలన పయ్యెదను తొలగించి, వాయువును ( మామను) గోరుచున్నది.

రెండవసమస్య నిట్లు పూరించెను.

శ్లో॥ సతీవియోగేన విషణ్ణచేతసః
ప్రభోః శయానస్య హిమాలయేగిరౌ !
శివస్య చూడాకలితం సుధాశయా
పిపీలికా చుమ్బతి చన్ద్రమండలమ్ ॥

సతీవియోగమున విషాదమునొందిన మనస్సుగలవాఁడును, హిమాలయ పర్వతమునందు బరుండియున్నవాఁడును, ప్రభువునగు శివుని శిర్షమునందున్న చంద్రమండలమునొక చీమ – అమృతమునందలి యాశచేత స్పృశించుచున్నది.

ఇట్లతి శీఘ్రముగు సమస్యాపూరణమున నిరర్గళ కవితాధారచే విద్వత్సమాజమును సమ్మోహింపఁజేసి.

తరువాత

పరీక్షకులొసఁగిన శ్లోకములను – అద్భుతమగు గీర్వాణ వాగ్వీర్యామృతము నావిష్కరించుచు, వ్యాఖ్యానించి, సభాసదుల హృదయములను రసార్ద్రముల నొనర్చెను.



తదుపరి సంవాదమున నొకరివాక్కులయం దగుదోషముల నింకొకరధి క్షేపించుచు, పరీక్షక – పరీక్షిష్యమాణులిరువును సభ్యులకు సాహితీవినోదమును సంఘటించి శాంతించిరి. పిమ్మట నచటి **విద్వత్ పరిషత్తుచేత - ఈ మహా కవికి కావ్యకంఠోపహారయుక్తమగు క్రింది ప్రశంసాపత్ర మీయఁబడెను.**

## ప్రశంసాపత్రమ్

శ్రీ మద్గణపతి శాస్త్రిన్!

సంసారే ఖల్వస్మిన్ కవిత్వమిత్యసముద్ర సముత్థమమృతమ్॥ సుదుర్లభంచతత్ లోకాధిక సౌభాగ్యవశాత్ సుప్రసన్న దైవానుకమ్పయావా, యః కశ్చిదిహ సమధికురుతే; సచభూస్థోపి స్వర్గీయ ఇతి నస్పృహ మాలోక్యమానో గుణ పక్షపాతిభి ర్విద్వద్భిర్నితరామాద్రియతే, అతో యదద్య శ్రీమద్భి రసాధారణ కవిత్వమిహ ప్రకటయ్య, సుధియః సర్వే, సన్తోష మాపాదితాః తేనైవ చరితార్థా నవద్వీపవాసినః కోవిదా వయమశేష గుణధామ్నే విశాఖపట్టణ ప్రదేశాన్తర్గత ''కలవరాయీ'' గ్రామవసతయే శ్రీమద్ గణపతిశాస్త్రిణే తుభ్యమాశీర్వాద పూర్వక మిమం శ్లోకముపహరామః ॥

ప్రాచీనైస్తైః కవికులవరైః కాళిదాసాదిభిర్యా
లబ్ధాకీర్తి ర్భువదనుగతా సైవభూయా దిదానీమ్ !
సద్భిర్దత్తో యఇహరుచిరః కావ్యకణ్ఠోపహారః
తేన శ్రీ మానిహ భువి భవానుజ్జ్వలశ్చాపి భూయాత్ ॥

**1823** శకాబ్దీ య సౌరజ్యేష్ఠస్యాష్టమ దివసే
శ్రీయుత రాజకృష్ణ తర్క పఞ్చాననః

## (తెలుగు అనువాదము)

### కావ్యకంఠోపహార ప్రశంసా పత్రము

శ్రీమద్గణపతి శాస్త్రి గారు, క్రీ. శ. **20-6-1900**

ఈ భూసంసారమందు కవిత్వము సముద్రమందు పుట్టని అమృతము, మిగుల దుర్లభమగు దానినెవడు లోకముకంటె నుత్కృష్టమగు సౌభాగ్య వశము వలన, సుప్రసన్న దైవానుకంపము వలన బొందునో, అట్టి పురుషుడీ భూమియందున్నను దేవతా పురుషుని వలె గణింపబడి, గుణ పక్షపాతులగు బుధులచే మిగుల ప్రీతితతో జూడబడి యాదరింపబడును.

శ్రీమంతుడవైన నీ విప్పు డసాధారణ కవిత్వము నిచ్చట ప్రకటించి సర్వ పండిత సమూహమును సంతోషపరచుట వలన నవద్వీపవాసులమగు మేము చరితార్థులమై విశాఖపట్టణ ప్రదేశాంతర్గత కలువరాయి గ్రామ నివాసివై, సకల గుణముల కాస్పదుడవై, శ్రీ మద్గణపతిశాస్త్రి నామధేయుడవైన నీకు ఆశీర్వాద పూర్వకమగు నీ శ్లోకమును కానుకగా నిచ్చుచున్నాము.

– శ్లోకార్థము –

ప్రాచీనులగు కాళిదాసాది కవివర్యులెట్టి కీర్తిని పొందిరో, వారి ననుసరించిన నీచే నట్టి కీర్తి యిప్పుడు పొందబడెను. ఇక్కడ సత్పురుషులచే మనోహరమగు **కావ్యకంఠ** బిరుదమేది యొసగబడెనో, ఆ బిరుదము వలన నీ వీ భూలోకమందు శ్రీమంతుడవై ప్రకాశింతువు గాక!

ఈ యుపహార పత్రము క్రింద పదునాల్గురు పండితుల స్వహస్త లిఖితములగు నామములు కాన్పించుచున్నవి.

ఇరువది యైదవయేడు రాఁగానే ద్రవిడదేశమునకు వెళ్లి అయిదాఱేండ్లు యాత్రలను సేవించెను. మొదట కాశీక్షేత్రమును సేవించి యచటనుండి అరుణాచల క్షేత్రమున కరిగెను. అచ్చుట నొకసంవత్సరముండెను. అచటనున్నప్పుడు ఆ



యరుణాద్రియందు వసించిన బ్రాహ్మణస్వామిని ప్రసంగ వశమున రెండుమారులు వీక్షించెను. తదుపరి, అరుణాచలము నుండి వెడలి తత్సమీప ప్రదేశములందుఁ గొంతకాలముండెను. తరువాత ద్రవిడక్షేత్రములకు వెళ్ళుచు అచ్చుట నచ్చుట, పండిత గోష్ఠులయందును, అభిజ్ఞపరిషత్తులయందును తన యష్టావధాన నైపుణిని ప్రదర్శించెను. ఈ కాలమునందే 'అగ్ని మీళే' అను మంత్రము నుండి 'సుసహాసతీ'' అనునంతవఱకును గల ఋగ్వేదమును స్వరయుక్తముగనధ్య యనమునొనర్చి. సాయణీయమగు భాష్యమును గూడ సమాలోకించెను. మఱియును తపః ప్రభావము వలన గూఢములగు మాంత్రవర్ణికభావముల నాకళించి, గహనములగు దేవతాతత్త్వములను గుర్తించి, సహృదయులగు నంతేవాసులకు నిరూపింపసాగెను. జైమినీయ తర్కవార్తికము మొదలగు శాస్త్రగ్రంథములను తరువాతనే రచించెను. ఈ సమయమునందే యీ మహానుభావుని ప్రభావము బహుముఖముల విజృంభించెను. భగవంతుఁడగు రమణమహర్షి యొక్క కరుణాకటాక్షమున కాస్పదము గూడనయ్యెను. స్వయముగా ననేకులగు శిష్యులకు మంత్రదీక్షనొసగెను.

ఒకానొకప్పుడు జరుపఁబడిన యష్టావదానమున గంటకొక శతకము నిర్మింపవలసియుండ నారు నిమిషముల కాలమునందే యిరువదియైదు పద్యములను రచించెను. లేఖకులుకూడా లిఖింపశక్తులుకారైరి. కీర్తిశేషుఁడును మహాశయుఁడును నగు కృష్ణస్వామాచార్యుఁడు ''అదృష్టపూర్వమగు నావాగ్విక్రమము నాలోకించి ఆశ్చర్యపరవశుడై ఈ మహాకవిని బహువిధముల బహుమానించెను.

క్రీ॥ శ॥ **1907** సంవత్సరమునకు ముందే యష్టావధాన క్రీడను ముగించిన యీతనిచిత్తము – గాఢతపఃపరతంత్రమయ్యెను.

అవధానములయందీ కవిసార్వభౌముఁడా యాసభలయందు రచించిన పద్యములయందు ఖండకావ్యములు రెండును, ఒక (తత్త్వ) ఘంటాశతకమును లభ్యములై సురక్షితములగుచున్నవి. ఇది కవివైభవఘట్టము.

★ భగవంతుఁడగు రమణమహర్షి దర్శనము – ఉపదేశలాభము ★ –

క్రీ॥శ॥ **1907** సంవత్సరమున నీయాచార్యుఁడు – అరుణాచల క్షేత్రమునఁ దపస్సు నొనర్చుచుండెను. ఇట్లుండ నొకదినమున నితనిచిత్తము సంశయార్తము వలె నొక ముహూర్త మాత్రము చలితమయ్యెను.

''బాల్యమునుండియు శతలక్ష సంఖ్యాకమగు జపమున పంచాక్షర పురశ్చర్య నొనర్చితిని. శ్రీ విద్యాద్యములగు మంత్రములను జపించితిని. ఏకవారాశన, ఉపవాసాది కృచ్ఛ్రవ్రతముల నాచరించితిని, అయినను నింతవఱకును భగవంతుడు ప్రసన్నుఁడు కాకున్నాఁడు. శాస్త్రములు మృషలుకానేరవు. నేనొనర్చుచున్న సాధన విధానమునందేదయిన లోపముండి తీరవలయును. ఏమి చేయుదును ? అయ్యో! వేద శాస్త్ర పురాణేతిహాసములను చక్కఁగ విచారించినను శ్రద్ధావంతుఁడనైనను గూడ నాకు తపః స్వరూపమే తెలియదయ్యెనే'' అని ధ్యానించుచుండ నితనికి ప్రజ్వలితమగు నొకానొక ధీవిశేషముదయించెను.

'' ఈ యరుణాద్రియందు గల గుహలోనున్న బ్రాహ్మణస్వామి బహుకాలము నుండియు మౌనమవలంబించి, తీవ్రతపః పరతంత్రుఁడై యున్నాఁడు. అతనికి తన స్వరూపము తెలిసియేయుండవచ్చును. కానిమ్ము. ఇప్పుడే యాతనిని సందర్శించి యడుగుదును'' అని తత్‌క్షణమే జపము నొనర్చుచున్న స్థలము నుండి బయలు వెడలెను.

అది – సోమవారము కార్తీక శుద్ధ చతుర్దశీ దివసము. క్రీ॥శ॥ **18-11-1907** రవి – ఆకాశమధ్యమును గడచి రెండు గడియలు పశ్చిమాభిముఖముగఁ బయనించెను.

కవి – పర్వతము నారోహించి, గుహకు వెలుపల సముపవిష్టుఁడయిన బ్రాహ్మణస్వామి నవలోకించెను.



అవి – అరుణాచలమున కృత్తికోత్సవము జరుగురోజులు – ఆయుత్సవ దివసములయందు బ్రాహ్మణస్వామి నివసించిన ప్రదేశముగూడ జనసంకులమై యుండెడిది' కాని ఈ దినమునందు మాత్రము నిర్మానుష్యమై యుండెను. దైవమనుకూలమనితలంచి, ధైర్యమునవలంభించి, యుత్సాహవంతుఁడగు నీయాచార్యుడు – ఆ స్వామి సన్నిధికి వినయముతో నరిగెను. సమీక్షించిన వెంటనే సమీపమునకు వెళ్ళి ఆ మౌనీంద్రుని దక్షిణచరణమును దక్షిణ హస్తముతోడను వామచరణమను వామహస్తముతోడను పట్టుకొని, సాష్టాంగప్రణామము నొనరించి, యిట్లు విజ్ఞాపించెను.

గీ॥ తపము – బహుశ్చరితము, శాస్త్రములు – అధీత
ములు, మహామంత్రములు – జప్తములు, తపః స్వ
రూప మెఱుఁగ నట్లుంటి. తద్ రూప మెఱుఁగు
దీవు, ననుసత్కృపను గ్రహింపుమయ్య !

''సర్వమును బ్రహ్మముగాఁజూచు నామునిపుంగవుఁడపుడు ' ఇతడు ఆంధ్రుడు, విద్వాంసుఁడు, కావ్యకంఠ గణపతిశాస్త్రి' అని గుర్తించెను. రెండు మూఁడు సంవత్సరములకు ముందిచట నీయాచార్యుఁడు నివసించియున్నపుడు రెండుమార్లీ మౌనస్వామిని దర్శించియుండెను. అప్పుడొకసారి శుక్లాంబరధరమ్' అను గణపతి ధ్యానశ్లోకమును ఈ బ్రాహ్మణస్వామి పరముగ వ్యాఖ్యానించియుండెను. ఈ యంశమును ఆగుహావాసి యపుడు స్మరించెను. ఆకాలమునందే 'హర సహస్ర' మను పేరుగల స్తోత్రమును రచించి, అరుణాచలేశ్వరుని సన్నిధియందు గాన మొనర్చిన యీ కావ్యకంఠుని మధుర విచిత్రమగు వాణీవిహారము తత్ క్షేత్రవాసులకు పూర్వ పరిచితమే యగుట వలన నాబాలవృద్ధమగు నచటిజనమంతయునతని కావ్య వైభవమను గీర్తించుచుండెడిది.

ఇట్లు గుర్తించిన పిమ్మట

చాలకాలమునుండియు, అంతర్బహిర్మౌనియగు స్వామి – కొంతకాలము కరుణార్ద్ర దృష్టి సేచనమున నితని ననుగ్రహించుచు నల్లే చూచుచుండెను. తరువాత నీయుభయుల జీవితములకును గూడ నూతనాధ్యాయమును సంప్రవర్తింపఁజేయు నది యగు ఉపదేశభారతి – కావ్యకంఠుని కొఱకు ముక్తకంఠకవాటయై, మౌని సార్వభౌముని హృదయము నుండి ద్రవిడభాషారూపమున బయలువెడలెను. దాని సంస్కృతానువాదమున కిది యాంధ్రానువాదము.

''నేను'' నేను' అనునిది (స్ఫురితి) యెక్కడనుండి యుదయించును, అని విచారించుచు, (మనస్సు) పుట్టినచోట లీనమగును. అదియేతపము. 'జపింపఁబడుచున్న మంత్రముయొక్క ధ్వని యెచ్చటి నుండి పుట్టుచున్నది' అని విచారించిన యెడల (మనస్సు) అది పుట్టినచోట లయమునొందును. అదియేతపము.

ఈ గురూపదేశమును – తరువాత నీ కవి
' అహమితిస్ఫురితిః క్వనువిభాసతే
ఇదమనుస్మరన్ సపది లీయతే''
అను గీతనమున నిబంధించెను.

ఈ యుపదేశమును గ్రహించి సంతృప్తుఁడగు మహాకవి యానందమగ్నుఁడై యిప్పుడు బాహ్య మౌనమునుడిగియున్న స్వగురువగు బ్రాహ్మణస్వామి యొక్క ప్రత్యగ్రలబ్ధములగు పాదపద్మముల యొద్ద కొన్ని గడియల వఱకు ధ్యాన నిష్ఠయందుండి లేచి బయలుదేరెను. వెడలుచున్నప్పుడు పార్శ్వవర్తియగు నొక పురుషుని ' ఈతని నామధేయ' మేమి' అని యడిగెను. పూర్వాశ్రమమునం దితని పేరు '' వేంకటరామార్యుఁడు'' అని యతఁడొసగిన ప్రత్యుత్తరమును విని – సంక్షేపరమణీయమగు 'రమణ' నామమును వినిర్మించెను. మఱియు '' ఇతడు – పరతత్త్వమును జూచిన గొప్ప మహర్షి'' అని తన యనుచరవర్గమునకు దెలియఁజేసెను.



ఆనాటినుండియే ''రమణ మహర్షి'' అను ప్రసిద్ధి ప్రపంచమునఁ బ్రసరించి వెలయుచున్నది.

తరువాత దేవీ ప్రసాదమువలననే సిద్ధుఁడగు గురువు లభించెనని కృతజ్ఞుఁడై భక్తి పరవశతనొంది దేవిని గుఱించిన పద్య సహస్రము చేత ''ఉమా సహస్రము'' అను నీ స్తోత్రకావ్యమును రచించెను. ఆచార్యుఁడగు నితఁడు ఇరువది దినములకు సమాప్తి నొందఁజేయవలయునను వ్రతమును ధరించి యీ గ్రంథ రచన నారంభించెను, కాని యిరువదవనాటికి రెండువందలకంటె నెక్కువ పద్యములే రచింపవలసినవి మిగిలియుండెను.

గణపతి మహాకవి – ఆనాటి రాత్రి ముహూర్తద్వయము దాటిన పిదప అరుణాచలాంకమున ఆశ్రమగుహకు వెలుపల స్వగురువగు మహర్షి సన్నిధియందు సముపవిష్టుఁడై పద్యరచన నారంభించెను. నలుగురు శిష్యులు వానిని వ్రాయఁడొడఁగిరి. అర్ధరాత్రమగుసరికి పద్యరచన ముగిసెను. అచట నిమీలితనేత్రుఁడైయున్న భగవంతుడు మహర్షి వెంటనే ఉన్మీలితనేత్రుఁడై 'నేను పలికినదంతయు వ్రాయఁబడియెనా?' అని యడిగెను. మహర్షి కావించిన యీ ప్రశ్న ఆచార్యునకును, తదితరులకునుఁగూడ నాశ్చర్యమును గలిగించెను. 'కరుణామూర్తియగు రమణ భగవానుఁడు ఆగాధమగు నంతర్ధ్యానము నుండి యప్పుడే నిర్గమించి బాహ్యాంతర్భువనములకుఁ గల భేదమునుజూడక యిట్లడుగుచున్నాఁడు. ఈ మహర్షి యనుగ్రహము వలన ప్రేరితమగు దివ్యావేశమే అర్ధరాత్రమగులోపలనే గ్రంథ సమాప్తి యగుటకు కారణమయినది. అని భగవత్ప్రశ్న యొక్క భావము నెఱిఁగి – అంతేవాసియగు గణపతి ''చిత్తము, భవదనుగృహీతమునంతయు గ్రహించి యిప్పుడీ గ్రంథమును సమాప్తి నొందించితిని.'' అని యుత్తరము నొసఁగెను. కావుననే మొదట ప్లవంగ సంవత్సరమున నిబంధింపఁబడిన, ఉమాసహస్రము చివరన లిఖింపఁబడిన శ్లోకములయందు.

ఈ యంశమును, రచనా కాలమును, నిట్లు తెలుపఁబడినది.

శ్లో॥ ''యదస్య మహతఃకాలే, పారంయాతోస్మికర్మణః।
అనుగ్రహోయమాచార్య రమణస్య మహాత్మనః''॥
ప్లవఙ్గే కార్తికేకృష్ణే, షష్ఠ్యాం మఙ్గలవాసరే
స్తోత్రమేతత్ సమారబ్ధం తటేశోణధరాభృతః॥

ఏకాదశ్యాం శుక్లపక్షే, మార్గశీర్షే రవేర్దినే
నీతం సమాప్తిం వింశత్యాదినానాం ప్రతీనామయా ॥

(పావనమగు నీ గ్రంథమును కాలాంతరములయం దేడు మార్లీకవి కులేశ్వరుఁడు సంస్కరించెను).

తదుపరి నచటఁ గొన్నినాళ్ళుండి తదితర క్షేత్రముల కరుగఁగోరి ''అహం మూలాన్వేషణమే'' ఇష్టార్థసిద్ధ్యుపాయమను నంశమును మహర్షి వలనఁ దెలిసి కొని, బయలువెడలి దక్షిణదేశమున ''కన్యాకుమారీ క్షేత్రము వఱకును గల తీర్థములకు వెళ్ళి ఆయా దేవతామూర్తులను స్తోత్రమొనర్చెను. పశ్చిమ సముద్రతీరమునందున్న గోకర్ణము నందుఁ గొంతకాలముండెను. మంత్ర సాధనమున నచట భువనేశ్వరి నారాధించెను. అచ్చటనే స్వప్నమున ఒకానొక స్త్రీ – కనఁబడి యితని జిహ్వాయందు మధువు నుంచి యంతర్ధానము నొందెనట ! అటు పిమ్మటనే తనకు కవిత – వశితయయ్యెనని యీ యాచార్యుడు శిష్యులకుఁదెలిపెను.

ఆంధ్రోత్కల మధ్యమునందున్న మహేంద్ర పర్వతమున నడివయస్సున తప మొనర్చెను. మరల నరుణాచలమునకు వచ్చి భగవత్సన్నిధియందుఁ జాల కాలముండెను. అచ్చటనే గొప్పవగు యోగానుభవములను సంపాదించెను.

అచ్చటనే యాశ్రమగుహయందు తపస్సు నొనర్చుచుండ నీ మహానుభావునిశీర్షక పాలములు శిరోగ్రంథిభేదము చేత భిన్నములయ్యెను.



తరువాత – ఇతని జీవితము యొక్క అపరార్ధము – ఋగ్వేదార్థవిచారాదికముచేఁ గృతార్థత నొందెను.

ఈ యాచార్యుఁడు పూర్వోత్తర మీమాంసా విమర్శము నొనరించుచు గ్రంథమును నిబంధించెను. జ్యోతిషాయుర్వేద తంత్ర శాస్త్రీయములగు గ్రంథములను కూడ రచించెను. చరిత్ర విమర్శననిపుణుఁడగు నితఁడు ''భారత సంగ్రహము'' అను విమర్శ గ్రంథమును అత్యంత సరలమగు రీతితో రచించెను. పూర్ణాభిఖ్యమగు (కథను సర్వగుణశోభితయు, హృదయంగమయునగు (ఆంధ్ర) భాష నాశ్రయించి నిబంధించెను. మఱియు ఉమాశతకము, శివశతకము, ఇంద్రాణీ సప్తశతి, ప్రచండచండీ త్రిశతి, అగ్నివాయ్వాదిగీతమాల ఇత్యాదిస్తోత్ర కావ్యములను రచించెను.

ఆచార్యుఁడగు గణపతి – గణాధిపతి యొక్క యంశమునఁ దాను జనించి నట్లు స్వయముగా ఉమా సహస్రమునందును, తదితర గ్రంథములందును గూడ చెప్పియున్నాడు.

ఆంధ్రభాషానువాద సహితమగు నీ గ్రంథమును ప్రకటించుచున్న బ్రహ్మశ్రీ వేదుల రామమూర్తి ప్రభృతుల చేత ఖర్గపుర సమీపమునందలి 'నింపూరాలో'' నిర్మింపఁబడిన ఆశ్రమమున నివసించుచు తన చరమదశయందీయాచార్యుఁడు శిష్యుల ననుగ్రహించుచుండెను.

అ తిమానుష వాగ్వైభవసమృద్ధుఁడు బహు విద్యావిలాసి, తపోధనుఁడు, ఆచార్యుడు – ముని, భగవంతుఁడు వాసిష్ఠ గణపతి – నిజవిజ్ఞాన విలాస లాంఛనము లను తన భక్తబృందమునందును, గద్య పద్యాత్మకమగు వాఙ్మయమునందును, నిలిపి ధాతృ సంవత్సర శ్రావణ శుద్ధ సప్తమీ (**15-7-1936**) దివసమున, నింపూరా నుండి స్వస్థానమున కరిగెను. ఉమా సహస్రస్థితమగు నొక పద్యమున గణపతి జయవాదమును బ్రకటించుచు నీయంశము నింతటితో విరమించెదను.

శ్లో॥ జయతు భరతక్షోణీఖణ్డం విషాద వివర్జితమ్
జయతు గణపస్తస్యక్షేమం విధాతుమనాముని,
జయతు రమణస్తస్యాచార్యో మహర్షికులాచలో
జయతు చ తయోర్మాతాపూతా మహేశవిలాసినీ
( ఉమా 34 స్త 24 శ్లో)

శ్రీ వాసిష్ఠ గణపతిముని శిష్యులును, నాకు ప్రియమిత్రులునునగు శ్రీ గుంటూరు లక్ష్మీకాంతముగారి చేత, ఇటీవల ఆంధ్రభాషయందు రచింపఁబడిన ''నాయన'' అను పేరుగల గణపతిముని జీవిత చరిత్రమున శ్రీ గణపతి మునీంద్రుల సమగ్రచరిత్రము నిబంధింపఁబడినది. ''నాయన'' గీతమాల, విశ్వమీమాంస, మున్నగు గ్రంథములను జదువఁదలచిన పాఠకులు గుంటూరు లక్ష్మీకాంతముగారు, యలమంచిలి ( విశాఖజిల్లా) అను చిరునామాకు వ్రాసి వానిని బడయనగును.

ఇట్లు
పం. లక్ష్మీనారాయణశాస్త్రి

***



ఓం నమోభగవతే శ్రీరమణాయ

# విజ్ఞాపిక

ఉమాసహస్రము – శ్రీ మద్గణపతి కావ్యకంఠ సముద్గీతము. ఈ స్తోత్ర సాహిత్య ప్రబంధము – వైదిక విజ్ఞాన సమలంకృతము. వివిధ దర్శనగర్భితము, లలితమధుర సమర్థపదగుంఫితము.

శ్రీ గణపతి ముని శిష్యులును, నాకు బంధువులును, భక్తులును అగు బ్రహ్మశ్రీ వేదుల రామమూర్తి మహాశయుల నిరంతరమగు ప్రోత్సాహము వలనను, అపూర్వగు నీ పవిత్ర గ్రంథమునందలి గౌరవము వలనను, నాయ సమర్థతను గణింపక, ఏతదనువాద మహాకార్యభారమును వహించుటకు నిమిత్త మాత్రుఁడను కావలసివచ్చినది. శ్రీ స్వభానునామ సంవత్సరమున శ్రావణశుద్ధ పంచమీ శుభదివసమున (**1943**) సం॥ ఏతదాంధ్రీకరణమునకు బ్రారంభించి ఒక నెల దినములలో నిందలి మొదటి శతకమును మాత్రము ముగించితిని. మూల శ్లోకములను ఆంధ్ర పద్యరూపమున ఆంధ్రీకరించి శ్రీ టి.వి. కపాలి శాస్త్రి మహాశయులు రచించిన ప్రభా వ్యాఖ్యానము ననుసరించి ఆంధ్రవ్యాఖ్యా వివరణములను సంఘటించితిని. తదుపరి మూడేండ్లు గడచిన పిమ్మట **8-5-1946** తేదీని తిరువణ్ణామలైయందు (అరుణాచలమునందు) కృపాసముద్రుఁడును, శాంతిపూర్ణుఁడును, భక్త జనపరవేష్టితుఁడును అగు భగవంతుడు శ్రీరమణ మహర్షిని సందర్శించి తత్కటాక్షమున ఆశుప్రచలితమై వెనువెంటనే విలిఖితమగు పద్యవింశతిని (ఆత్మాభీష్టని వేదనమును) శ్రీవారి సన్నిధిని పఠించి సమర్పించితిని. ఆనాడు సాయంకాలమున శ్రీరమణ భగవానుడు నాయందు కటాక్షించి – అనూదితమును, ఆంధ్రపద్యరూపమును అగు ఉమా సహస్రము నందలి ప్రథమ శతకమును, దాని సంస్కృతమూలమును గూడ సమగ్రముగా విని యమోదించి నన్ననుగ్రహించెను.

ద్వితీయదివసమున శ్రీ వందరుణాలేశ్వరుని సందర్శించుకొని ఆనాటి సాయంకాలమున (**1939**లో ఆంధ్రీకృతమై) అముద్రితమగు "ఆధ్యాత్మోపనిషత్తును" శ్రీ భగవానునికి వినిపించి – తదామోదభాగ్యమును బడసితిని. తరువాతనే అది ముద్రితమయినది. తృతీయదినమున గేయానువాదమగు "వేదాంతడిండిమమును" ఆంధ్రధ్వన్యాలోకమునందలి 'బ్రాహ్మీవరివస్యాంజలిని' శ్రీరమణ భగవానుఁడు విని – కటాక్షించెను. మూడవనాటి రాత్రి అరుణాచలము నుండి చిదంబరము వెళ్ళి శ్రీ నటరాజస్వామిని సందర్శించి విజయనగరమునకు వెళ్లఁగోరిన నేను తదా దేశబలమున నాకు దెలియకుండగనే పాండిచ్చేరికిఁగూడ వెళ్లి, శ్రీ గణపతి ముని శిష్యులును ఉమాసహస్ర వ్యాఖ్యాతలునగు శ్రీ. టి.వి. కపాలిశాస్త్రి గారికి కూడ ఈ గ్రంథమును వినిపించి వారియామోదమును గూడ బడయగలిగితిని. అది యిందు ప్రకటితము. తదుపరి భగవదిచ్ఛా ప్రసాదబలము వలన తిరుగ అరుణాచలమునకు వచ్చి శ్రీరమణ భగవానుని సందర్శించితిని. అపవిత్ర దినమున తత్కటాక్ష ప్రసాద ప్రసారమహిమమున తిరుగ శ్రీ భగవానుని. దివ్య సన్నిధియందు **2** గం. కాలము ఉపన్యసించుటయు **1** గం. కాలము సంస్కృతాంధ్రముల యందు ఆశుధారారూపమున పద్యరచనము నొనర్చుటయు, సంభవించెను. కాని అపద్యములకు పారమార్థికాక్షర స్వరూపమేకలిగినది కాని లౌకికాక్షరస్వరూపము కలిగినది కాదు. తరువాత శ్రీరమణ భగవానుఁడు నేనర్థించిన "ఉపదేశాక్షరమును" గూడ సంస్కృతాంధ్రద్రవిడ భాషా పద్యరూపమున ప్రసాదించి – నన్ను కృతార్థునొనర్చెను. ప్రశ్నోత్తరరూపమగు నీక్రింది పద్యమున దాని యందలి యర్థమును నిబంధించితి.

> "స్వామీ! అక్షరమొండొసంగు, ముపదేశ శ్రీ స్వరూపమ్ము నా,
> "కేమీ సర్వము నీ వెఱుంగుదువు నీకింకేటి కర్థింపఁగా;
> "నేమూఢుండ నెఱుంగనేమియును, తండ్రీ!" అక్షరమ్మీవె; హృ
> ద్ధామస్థుండవు, దాని వ్రాయఁగలవే? "ధన్యోஉస్మిధన్యోస్మ్యహమ్॥"



తదుపరి స్వగ్రామమగు చిట్టాయవలస వెళ్ళి – ఇందు ప్రకటింపఁబడిన కృతిసమర్పణమును – గురుదేవ ప్రార్థనమును – నాకొదవిన శ్రీరమణాశ్రమాను భూతిని స్మరించునదియగు క్రింది పద్యమును గూడ శ్రీ భగవానునికి నివేదించుకొంటిని.

> "అమృతశీతల తాపహారి శాంతి తరంగ
> ములు పొంగె (అందు) సకలాంగములు మునింగె
> ప్రణవమంత్ర విశిష్టపావన శ్రుతిపాత
> శబ్దంబు నిగిడె – నిశ్చలత నెగడె
> విమలహృద్వనజ భక్త, మునీంద్ర, యోగి, సం
> గత్వమ్మొలసె – అసంగత్వమెలసె
> బ్రహ్మవిత్ ప్రభు, సరూపబ్రహ్మ, రమణ ద
> ర్శనమబ్బె – పారవశ్యమెదఁబ్రబ్బె
> సత్కటాక్షమ్మొలసె – యోగశక్తి వెలసె
> అక్షరాత్మోపదేశ భాగ్యానుభూతి
> గలిగె; అపుడే నెవండనో తెలియనైతి
> నశ్రమంబగు శ్రీరమణాశ్రమమున.'

అటుపిమ్మట శ్రీరమణానుగ్రహమున ఏతద్గ్రంథ సర్వస్వామ్యము గల 'శిరసి వకీలును, శ్రీ వాసిష్ఠముని ప్రవరానుచరాగ్రగణ్యులును అగు శ్రీయుత డి. ఎస్. విశ్వామిత్రగారిని, శ్రీ కపాలి శాస్త్రిమహాశయుల సహాయమున ప్రార్థింప శ్రీ విశ్వామిత్ర మహాశయులు ఈ సత్కార్యమునందాదరమువహించి – ఈ యుమా సహస్రమును సమూలముగ ఆంధ్రలిపియందును భాషయందును గూడ ప్రచురించుకొనుటకు తే **1-8-1946**దీగల అనుమతి పత్రమూలమున బ్ర॥ శ్రీ॥ వేదుల రామమూర్తి గారికి అధికార మొసంగియున్నారు. తరువాత. **8-5-1946** తేదీని శ్రీరమణ భగవానునికి వినిపింపఁబడి – సమర్పింపఁబడి – తదాశీర్భాగ్యమును బడసిన ఉమా సహస్రమునందలి ప్రథమశతకము **1-4-1950** తేదీకి ఉమాకటాక్షమున

వెలువడినది. పిమ్మట శ్రీ మహారాజ సంస్కృత కళాశాల నుండి కొంతకాలము సెలవుఁ గైకొని మిగిలిన తొమ్మిది శతకములను గూడ **1-2-51** తేదీనాటికి గద్యరూపమున నాంధ్రీకరించితిని. కాని శ్రీ గణపతి ముని శిష్యులగు బ్ర॥శ్రీ వేదుల రామమూర్తి గారికి మిగిలిన గ్రంథమును ప్రకటించుటకు తగినంత యవకాశము కలుగకుండుట వలన వెంటనే తరువాతి గ్రంథమును ప్రకటించుటకు వీలు కలిగినది కాదు.

## శ్రీయుతులు అయలసోమయాజుల - చిట్టిసోమయాజులుగారి ఆకస్మిక సహాయము

తే **1-4-1950** దీకి ప్రకటితమయినదియు, ప్రథమ శతకము మాత్రమే కలదియు, అగు ( ఉమాసహస్రమునందలి) ప్రథమభాగమును సమీక్షించి ఆనందయుక్తులయిన, శ్రీ మదుమాభక్తులలో శ్రీరమణ మహర్షియందును, శ్రీ గణపతిముని యందును ప్రపూర్ణమగు భక్తి గలిగిన ఒకానొక సత్పురుషుని అకస్మిక సహాయరూపమగు భగవదనుగ్రహమున మొదట, ఉమాసహస్రమునందలి **2,3,4** శతకములను ద్వితీయ భాగముగను, తదుపరి, **5,6,7,8,9,10** శతకములను తృతీయ భాగముగను ప్రకటించు సదావకాశము సిద్ధించినది. ఈ ప్రథమ భాగ పునర్ముద్రణమునకును వీలుకలిగినది. **ఆసత్పురుషుఁడు - శ్రీరమణ గణపతి ముని భక్తుఁడు. పవిత్ర చరిత్రుడు శ్రీ అయలసోమయాజుల చిట్టి సోమయాజులు.**

అప్పుడు మధ్య ప్రదేశమునందున్న బాలఘాట్ జిల్లాయందలి పాద్రీగంజ్ అను గ్రామమున మలేరియా ఇన్‌స్పెక్టరుగానున్న చిట్టి సోమయాజులు నామధేయుఁడగు ఈశుభోదయుఁడు. - మాయింటి చిరునామాను దెలిసికొని, విజయనగరమునందున్న మాయింటికి వచ్చి పవిత్రమగు ఉమాసహస్రమును (ఆంధ్రీకృతి, ప్రభాయుక్తమును) ప్రకటించుటకుఁ దాను దోడ్పడుదునను సదభిమతమును దెలిపి. పాద్రీ గంజ్ వెళ్లి సద్ భక్త మహాశయుల సహాయమునర్థించి,



కృతార్థుఁడయి, **3** శతకములను, ముద్రింపించుటకు వలసిన ధనసహాయము నొసఁగెను. దాని వలన **2,3,4** శతకములు - ద్వితీయభాగముగా ముద్రింపఁబడి **1-8-1956** తేదీకి ప్రకటింపఁబడెను.

సద్భక్తులగు పాఠకులు పలువురు - ఈ ప్రథమ, ద్వితీయ భాగములను మిగుల నాదరించిరి. ఆంధ్రపత్రికలు పెక్కులు వీనిని సమీక్షించి, మాకు గాఢమగు ప్రోత్సాహము నొసగినవి. తృతీయభాగమును కూడ వెలువరింపవలయునను తలఁపు తీవ్రమయినది.

శ్రీ భగవదాదేశము ననుసరించి నిర్విరామమగు నిజకృషిని సాగించుచుండిన శ్రీ చిట్టి సోమయాజులు గారు బర్హంపురమున మలేరియా ఇన్స్పెక్టరుగా పనిచేయుచున్నప్పుడు తిరుగ విజయనగరము వచ్చి, **5,6,7,8,9,10,** శతకములను తృతీయ భాగముగా ప్రకటించుటకుఁ దోడ్పాటు నొసఁగుదునని ప్రేరణము నొనర్చి, బ్రహ్మశ్రీ వేదుల రామమూర్తి ప్రభృతులగు సద్ భక్తవర్యుల సహాయమును స్వీకరించి, తిరుగ ధనసహాయము నొనర్చిరి. **21-2-1959** తేదీకి ఉమాసహస్రమునకు సంబంధించిన తృతీయభాగము ప్రకటిత మయ్యెను. శ్రీరమణ మహర్షి యొక్కయు, శ్రీగణపతి మునియొక్కయు అనుగ్రహమున, ప్రథమ, ద్వితీయ, తృతీయభాగములుగా ఉమాసహస్రము శ్రీ విలంబినామసంవత్సర మాఘ మాసమునకు నిట్లు ప్రకటితమయ్యెను.

బ్రహ్మశ్రీ వేదుల రామమూర్తి బావగారి ధనసహాయమున ప్రకటింపఁబడిన ప్రథమభాగ ప్రతులన్నియు వినియోగింపఁబడుట వలన, ఈ భాగమును తిరుగ ముద్రింపింపవలసి వచ్చెను.

ప్రస్తుతము, ఒరిస్సా రాష్ట్రమునందలి బాలసోరు జిల్లాలోని భద్రక్ అను గ్రామమున మలేరియా ఇన్‌స్పెక్టరుగా నున్న శ్రీ అయలసోమయాజుల చిట్టిసోమయాజుల గారే ఉమాసహస్ర ప్రథమభాగ ప్రకటన కార్యభారమునుగూడ

వహించిరి. వారి బావగారైన బ్రహ్మశ్రీ వేదుల వెంకటరావుగారి వలన ముద్రణ సహాయమును గొంతస్వీకరించి, శ్రీ వెంకటరావుగారిని సహాయకర్తలుగాఁ బ్రకటింప గోరిరి.

ధర్మానురక్తులగు బ్రహ్మశ్రీ వేదుల వెంకటరావుగారి బర్మాలో వరెల్డు హేల్తు ఆర్గనైజేషనులో మలేరియా ఆఫీసరుగా పనిచేసి విశ్రాంతిఁగొని విశాఖపట్టణమున నివసించుచున్నారు. ఈ మహాశయుల ధన సహాయమున ఉమాసహస్ర ప్రథమభాగము పునర్ముద్రితమయినది. ఏతత్ కార్యమున నిమిత్తభూతులయిన బ్రహ్మశ్రీ వేదుల రామమూర్తి బావగారికిని, ద్వితీయ, తృతీ భాగముల ప్రకటనమునకుఁ దోడుపడిన శ్రీ అయల సోమయాజుల చిట్టిసోమయాజులగారికిని, సహకరించిన భక్తవరేణ్యులకును, ప్రథమభాగ ద్వితీయముద్రణమునకు దోడుపడిన బ్రహ్మశ్రీ వేదుల వెంకటరావుగారికిని జగన్మాతయగు నుమాదేవతయు, శ్రీరమణ గణపతి మునులును నిరంతరములగు ఆయురారోగ్య విజ్ఞానభాగ్యము ననుగ్రహించి రక్షింప బ్రార్థింతును. అనుమతి ప్రదాతలగు శ్రీ డి. యస్. విశ్వామిత్ర మహాశయులకు కృతజ్ఞత దెలుపుదును. ద్వితీయ తృతీయ భాగములును, ప్రస్తుతమగు ప్రథమ భాగమును సర్వాంగసుందరముగ ముద్రించిన శ్రీనివాస ముద్రణాలయాధ్యక్షుల నభినందింతును. కీ॥ శే॥ శ్రీ కపాలిశాస్త్రిమహాశయుని యుపకృతిని స్మరింతును, భగవానుఁడగు శ్రీరమణ మహర్షియొక్క ప్రతికృతినిందుఁ బ్రకటించుకొనుట కనుమతి నొసఁగిన శ్రీరమణాశ్రమము మేనేజరువారికి కృతజ్ఞతాభి నందనములను సంఘటింతును.

ఇట్లు

| | |
|---|---|
| పత్తిపాటి వారి వీధి | సజ్జన విధేయుడు |
| విజయనగరం | శ్రీరమణ భగవత్పాదశిష్యుఁడు |
| **30-10-1961** | **పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రి** |



## శ్రీ వాసిష్ఠ గణపతిముని సమారాధనము

కాయముచేత అల్పుఁడయి గౌరవబుద్ధి ననల్పుఁడై, ప్రజా
శ్రేయముఁగోరి – లోక శుభ సిద్ధికి అద్భుతమంత్రయోగ ని
ష్ఠాయుతుఁడై అపూర్వనిజశక్తిఁ దపించిన పుణ్యమూర్తి మా
నాయన – శ్రీ గణేంద్రమునినాథుఁడు మాకు స్ఫురించు గావుతన్.

నిగమార్థ ప్రతిపాదనైకరసుఁగా, నిత్యాత్మరూపోల్లసద్
భగవద్ దివ్య కటాక్ష పాత్రునిగ, సత్ పాండిత్య సాహిత్య పూ
ర్ణగుణస్తుత్య కవిత్వమూర్తిగ, అపర్ణాదేవి ఏకావ్యకం
ఠగణాధ్యక్షు ననుగ్రహించె నతనిన్ ధ్యానింతు మెల్లప్పుడున్.

అలఘుగుణుండ నీవొక మహాత్ముఁడ వన్న తలంపుకన్న ఏ
తెలివియులేని మమ్ము, భవదీయపదాంబుజ భక్తులన్, కృపా
విలసిత వాఙ్మరంద శుభ వీక్షల నేలిన నాయనన్, నినున్
దలతుము దేశికాగ్రణీ! గణాధిపమౌని! అనుగ్రహింపవే.

కావ్యకంఠ మహాముని కథితమగుచు
వర్తిలు ఉమాసహస్ర కావ్యమిది సకలము
ఆంధ్ర భాషానువాద సమన్వితముగ
వెలసె తదనుగ్రహస్ఫూర్తి; నలరుఁగాత.

ఇట్లు
శ్రీ గణపతిముని చరణ సేవకులు
వేదుల రామమూర్తి
అయల సోమయాజుల చిట్టి సోమయాజులు
భక్త బృందము.

## శ్రీ గురు దేవ ప్రార్థన

మాయామేయ కుమారమూర్తివయి ఆత్మానంద నిష్యండవై
శ్రేయస్సాధకమై వెలుంగు అరుణాద్రిన్ నిల్చి - సచ్ఛక్తినీ
మాయాలోకము నిర్వికల్ప శివ సామ్రాజ్యమ్ము నేలించుని ౯
ధ్యేయ బ్రహ్మము నాశ్రయింతు నను నంతేవాసిఁ బాలింపవే.

ఆద్యంతమ్ములు, దేశ కాలములు; భేదా భేదముల్, లేక సద్
విద్యారూపిణియై - మనోవచన సంవేద్యముగా, కెప్పుడున్
విద్యుచ్ఛక్తినిఁబోలి - మానవ తమో విధ్వంసమునఁ జేయుచు ౯
ప్రద్యోతించు భవత్కటాక్షకళికన్ ప్రార్థింతు యోగి ప్రభూ.

ఆనాడాశువులన్ నుతించి ఉపదేశాకారమౌ నక్షర
మ్మెనర్థింపగ '' ఏకము + అక్షరము నీవే వేరుగా వెవ్వ స
త్యానందా త్మస్ఫురించుచుందు హృదియందు'' అంచున్ గటాక్షించి ప్ర
జ్ఞాన శ్రీనలరించి ప్రోచినగురుస్వామీ! ధృతిన్ నిల్పుమీ.


రావయ్యా! శివదర్శనమ్మిడి నను ౯ రక్షింపం - ఈ తుచ్ఛమా
యా విద్యా వరణాంతరస్థితుల నిట్లయ్యయ్యో ఎన్నాళ్ళు వే
రైవర్తింపగలార, మింక రమణేశా! తీయవయ్యా తెరల్
నీవున్ నేను నపారయోగ సరసిన్ గ్రీడింత మేకమ్ముగన్

ఉపనిషదర్థమున్ భగవదుక్తియు, ఇంచుక విన్నదయ్యు శాం
తపడని నామనస్సు - రమణార్యకటాక్ష, మహోపదేశ ల
బ్ధపదవిఁ గన్న దాదిగ అతాంతనితాంత హితాంత రాత్మయు
క్తిపరత ''ఓం నమో భగవతే రమణాయ'' అనున్ ప్రశాంతయై.

అమృత తరంగమౌ భవదపాంగము చందనలేపమానిమే
షమునునె జ్యోతిఁజూపగల సాధనమౌ యరుణాద్రి నీ మహో
సముఖమునన్ గనుంగొనిన సౌఖ్యమె సౌఖ్యము, దానినే ప్రభూ
రమణ మహర్షి! నిల్పుమభిరామ మకామము నక్షరమ్ముగన్.

ఇట్లు పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రి






భగవాన్ శ్రీరమణ మహర్షి

30-12-1879 14-4-1950


అపార సచ్చిత్ సుఖ వారీ రాసేః
యశ్యోర్మి మాత్రం భువనం సమస్తం ।
గుహాహితం తం రమణం గభీరం
చింతా విహీనం హృది చింతయామి ॥



కావ్యకంఠ వాసిష్ఠ గణపతి ముని

17-11-1878 25-7-1936

ఓంకార వదనం వంద్యాం
కవీనాం ఆదిమం కవిం ।
వందే గణపతిం దేవం
నరదేహధరం గురుం ॥



అపీతకుచాంబ అరుణాచలేశ్వరుడుతో
భగవాన్ శ్రీరమణ మహర్షి



ఆంధ్రీకృతి కర్త
పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి

## ఉమాసహస్ర కావ్యముపై పండిత శ్రేష్ఠుల అభిప్రాయములు

1. **మహామహోపాధ్యాయ చిన్నస్వామి శాస్త్రిగళ్, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయము, వారణాశి.**

''క్వచిచ్ఛబ్దః, క్వచిచ్ఛైలీ, క్వచిద్ధాటీ, క్వచిద్రసః,
క్వచిద్భావః క్వచిద్రీతిః సర్వమేకత్ర, దుర్ల భమేవ
ఆధునికేషు కావ్యేషు। పరమ్ అనేన ఉమాసహస్రేణ
దోషోయం పరిహృత ఏవ ప్రకాశః॥

కవికుల తిలకో ఉయం, బాల్య ఏవ దక్షిణ దేశే స్వవాగ్వైభవేన, నిరర్గలేన, నిరుపమయా, కావ్యరచనాష్టావ ధానాదినా, నిరుప మామలాంకీర్తిం అలభత।

అత్ర దేవ్యాః స్తుతి వ్యాజేన దార్శని కాస్తాన్త్రి కాశ్చ విషయాః, భగవత్యా ‧ భవాన్యాః, తాత్త్వికం స్వరూపం, వైదికానాం, తాంత్రికాణాంచ దేవతా విశేషాణాం, స్వరూపాణి, దేవతానుగ్రహ ప్రాప్త్యు పాయః దశానాం మహా విద్యానాం తత్త్వం, ఔపనిషద, విద్యాసాధనానిచ, యథా యోగం, యథోచితంచ, సమయోజిషత మహా కవినా అనేన॥

(**భావార్థము** : శబ్దము, శైలి, రసము, భావము, గమనము, (లేక కావ్య పద్ధతి) ఇవన్నియు ఒకే చోట (అనగా ఒకే కావ్యములో) దొరకుట ఆధునికుల కావ్యములలో దుర్లభము. అయితే, ఆ దోషము ఈ ఉమాసహస్ర కావ్యము తొలగించుచున్నది. (అనగా పై నుదహరించిన కావ్య లక్షణములన్నియు ఈ ఒక్క ఉమా సహస్ర కావ్యములో లభించుచున్నవని భావము)

ఈ కవికుల తిలకుడు (గణపతి) దక్షిణదేశమున బాల్యమునందే తన వాగ్వైభవము చేతను, నిరర్గళమున్ను, (యథేచ్ఛముగను) సాటిలేనిదిగను, అగు కావ్యరచన, అష్టావధానము మొదలగు ప్రక్రియల చేతను, ఎనలేని స్వచ్ఛ కీర్తిని పొందెను.

ఇక్కడ ( ఈ కావ్యములో ) దేవి యొక్క తాత్త్విక స్వరూపము, వైదిక దేవతల, తాన్త్రిక దేవతల స్వరూప స్వభావములు, దేవతానుగ్రహ ప్రాప్తికగు ఉపాయము, దశమహా విద్యల తత్త్వము, ఉపనిషద్విద్యల సాధన. సందర్భోచితంగా ఈ మహాకవి చేత వివరింపబడెను.)

2. **బాలా సాహేబ్ ఖేరు, యరవాడ జైలు**

''ప్రాప్య గ్రంథ రాజ మత్ర త్వత్ప్రసాదతః కృతీ।
బంధనాలయ స్థితోఽపి నందనం వనం గతః ॥

గణపతి ముని కవి రచితం ఉమాసహస్ర మనోహరం కావ్యమ్।
కారాగృహేషు వసతః పఠతోమే సపది ముక్తిదం భూయాత్ ॥

(బాలా సాహేబ్ ఖేర్ గారు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు తత్త్వవేత్త, సంస్కృత పండితుడు. గాంధీగారి అడుగు జాడలలో నిరాకరణోద్యమంలో పాల్గొనడం వలన వారికి అలనాటి బ్రిటిష్ ప్రభుత్వము కారాగార శిక్ష విధించింది. వారుయరవాడ జైలు నుండి ఉమాసహస్ర కావ్యంపై వ్రాసిన అభిప్రాయమిది.)

'' ఓ పండితుడా! నీ అనుగ్రహము వలన ఇక్కడ ఈ గ్రంథరాజము పొంది కారాగృహమందు ఉన్నప్పటికి, నందనవనగతమైన అనుభూతి కలిగింది.

గణపతి ముని కవిచే రచింపబడిన మనోహరమగు ఉమాసహస్ర కావ్యము పఠించిన, నాకు కారాగార వాసంలో నున్ననాకు అయ్యది వేగంగా ముక్తిని ప్రసాదించేది అగుగాక!

***



ఓమ్ః శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః
శ్రీ సరస్వతీ దేవ్యై నమః
ఓమ్ నమోభగవతే శ్రీరమణాయ.

# ఉమాసహస్రము

## (ప్రథమ శతకమునందలి ప్రథమ స్తబకము)

మూ॥ అఖిలజగన్మాతో మాతమసాతాపేన చాకులానస్మాన్।
అనుగృహ్ణాత్వనుకమ్పాసుధార్ద్రయా హసిత చన్ద్రికయా॥

## ఆంధ్రీకృత పద్యము

కం. ఉమ, భువనమాతృ దేవత
తమమునc దాపమున, వికలితమనస్కులమౌ
మముc బ్రోచునుగాత, దయా
విమలసుధార్ద్రమగు నవ్వు వెన్నెలచేతన్.

**మూలానువాదము** :- అఖిలజగత్తులకును మాతయగు, ఉమా దేవత – తమస్సుచేతను (చీకటిచేతను లేక, అజ్ఞానము చేతను), తాపము చేతను, (ఎండచేతను, లేక ఆధ్యాత్మికము, అధిభౌతికము, ఆధిదైవికము, అను తాపత్రయము చేతను) బాధింపcబడుచున్న మమ్ములను దయామృత స్రావముచే శీతలమగు తన హసితచంద్రిక చేత (వెన్నెలవంటి చిరునవ్వు చేత) సమనుగ్రహించును గాత!

**ప్రభః**- ఉమాదేవత – తన నవ్వుచేత మమ్మనుగ్రహించుc గావుతమనునది వాక్యాభిప్రాయము.